ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్:
9440897445, 8074636674

మంగళవారం 20 జనవరి 2026
సంపుటి: 27 సంచిక: 262
Tuesday 20 january 2026
Vol.No 27 Issue No .262
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in



## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

- కుటుంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్

ములుగు,జనవరి19 : మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

- ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి... నిజామాబాద్‌కు ఉత్తమ్



మిగతా2లో..

## పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

- నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించిన దామోదర



హైదరాబాద్,జనవరి19 : పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యూటిక్స్ మిగతా2లో..

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి





ఖమ్మం,జనవరి19 : రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ మిగతా2లో..

## స్పీకర్‌పై బిజెపి కోర్టు ధిక్కరణ కేసు

- నోటీసులు జారీ చేసిన సుప్రీం




మిగతా2లో..

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మూలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ



న్యూఢిల్లీ,జనవరి19 : ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ మిగతా2లో..

## బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- రేవంత్ రెడ్డి నిలువెల్లా తెలంగాణ ద్రోహి..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- షకీల్ నాయకత్వంలో 36 కౌన్సిలర్ స్థానాలు బీఆర్ఎస్‌వే
- మహిళలకు రూ.2,500 హామీ మోసం.. ఒక్కో మహిళకు రూ.60 వేల బాకీ
- రైతులను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పాలన
- అవినీతి కుంభకోణాల్లో కాంగ్రెస్ మంత్రులు
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



బోధన్,జనవరి19 : బోధన్ పట్టణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే షకీల్ హయాంలో మంజూరైన పనులను కూడా నిలిపివేసి ప్రజలను శిక్షిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం మిగతా2లో..

## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ




హైదరాబాద్,జనవరి19 :సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ మిగతా2లో..

## వీధి కుక్కలను చంపడం దారుణం


- వాటికి జీవించే హక్కును హరిస్తారా
- సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం



మిగతా2లో..

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

- అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది
- భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు



అమరావతి,జనవరి19 :ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు. మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉందన్నారు.ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధన అవకాశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీలు, వర్సిటీలు ఏపీకి సహకరించాలని లోకేశ్ కోరారు. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ మిగతా2లో..

## ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి




అమరావతి,జనవరి19 : తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం మిగతా2లో..

## గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

- తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశాం
- ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం
- తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి,జనవరి19 : ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి మిగతా2లో..



## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

హైదరాబాద్,జనవరి19 : తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల –దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

## పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

## స్పీకర్‌పై బిజెపి కోర్టు ధిక్కరణ కేసు

హైదరాబాద్,జనవరి19 : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్–పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

## వీధి కుక్కలను చంపడం దారుణం

హైదరాబాద్,జనవరి19 : వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

## గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచలను అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు.ఉద్యోగాలు చేయడం కాదని.. ఉపాధి కల్పించేలా తయారుకావాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ ఫ్యామిలీ – వన్ ఎంటప్రెన్యూర్ నినాదంతో తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎన్ఐఆర్‌లను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.50 కోట్ల కార్పస్‌ఫండ్ ఇస్తామని తెలిపారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో సన్‌రైజ్ కనెక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో ఒక్క ఏపీకే 25 శాతం వస్తున్నాయని తెలిపారు. భారత్‌కు అతిపెద్ద ఆస్తి... యువ జనాభా అని వ్యాఖ్యానించారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందని వివరించారు. 2047 నాటికి నెంబర్‌వన్ కమ్యూనిటీగా భారత్ ఉండాలని ఆకాంక్షించారు. 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ కమ్యూనిటీగా తెలుగువాళ్లు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చేశారు. సోమవారం బోధన్ పట్టణం లో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... బోధన్ పై గులాబీ జెండా ఖాయం అన్నారు. బోధన్ టౌన్ మీటింగ్ చూస్తుంటే నియోజకవర్గ, జిల్లా స్థాయి సభలా ఉందని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే బోధన్ మున్సిపాలిటీపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షకీల్ నాయకత్వంలో 36 మంది కౌన్సిలర్లు భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. కేసిఆర్, కేటిఆర్ సహకారంతో షకీల్ బోధన్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించారని, అందులో 60 కోట్ల పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 40 కోట్ల పనులను చేయకుండా అడ్డుకుందని విమర్శించారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారినా కనీసం మరమ్మతులు కూడా చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. సివిల్ సప్లైస్, లిక్కర్, బొగ్గు కుంభకోణాల్లో మంత్రులు, సీఎం వాటాల కోసం కొట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్య వాటాల పంపకాల్లో తేడాలు వచ్చి రోడ్డున పడ్డారని ఎద్దేవా చేశారు. షకీల్ హయాంలో పగడపల్లి వద్ద నదిపై చెక్ డ్యాం నిర్మించి రైతులకు మేలు చేశామని, ఇప్పుడున్న ఇరిగేషన్ శాఖ మంత్రి, స్థానిక పెద్ద మనుషులు ఒక్క కొత్త చెక్ డ్యాం ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ పట్టుకొని తిరిగిన చరిత్ర రేవంత్ రెడ్డిదని, అటువంటి వ్యక్తికి బీఆర్ఎస్ జెండాను తాకే నైతిక అర్హత లేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ తెలంగాణ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనడానికి డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, ఆయన ఒక తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు చెప్పుచేతల్లో నడిచే రేవంత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చంద్రబాబు నాయుడు అడ్డు పడ్డాడు కాబట్టే తెలంగాణా ప్రజలు తెలుగుదేశం పార్టీ ని తెలంగాణ నుండి ఆంధ్రకు పంపించారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, వృద్దులకు ఇచ్చిన మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ రెండేళ్లలో ఆ డబ్బులు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. అంటే ఒక్కో మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది' అని ప్రశాంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించారు. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీల వీడియోలను (పెన్షన్ పెంపు, మహిళలకు ఆర్థిక సాయం) ప్రతి ఇంటికి వెళ్లి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'మాట తప్పిన కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేయాలి?' అని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బోధన్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు షకీల్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, గణెళిష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, గిర్ధవర్ గంగారెడ్డి, నర్సింగ్ రావు మాజీ జెడ్పిటిసి లు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపిటిసి లు, పార్టీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, దాన్ని పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

చేసేందుకు రాయబారి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలకు మానవ వనరులు అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ ఛైర్మన్ కిషోర్ భేటీ అయ్యారు. 'దావోస్ మ్యాన్' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.

### ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు


కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు

- ప్రజల సమస్యలను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జనవరి 19 : ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రజల నుంచి 40 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణి లో వచ్చిన, పెండింగ్లో ఉన్న అర్జీలను సైతం ఏప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, జనవరి – 19 ( విజన్ ఆంధ్ర) : గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలిగ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన




సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి కేసుల నమోదులో రికార్డు: చారుసిన్హా

హైదరాబాద్,జనవరి19: తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గతేడాది పనితీరుపై ఏసీబీ డీజీ చారు సిన్హా సమీక్ష నిర్వహించారు. గత 14 ఏళ్లలో లేని విధంగా కేసుల నమోదు చేశామని వెల్లడించారు. 2025 చివరి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సిబ్బంది అప్రమత్తత, కృషిని అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందేలా నైతిక విలువలతో పనిచేయాలని, కేసుల నాణ్యత.. సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో సాంకేతిక వినియోగం పెంచాలని డీజీ ఆదేశించారు.

### పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 19 (విజన్ ఆంధ్ర ) : కొత్తగూడెం : మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని, పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ. 2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఇంటి అవసరాలకు సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించొద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమ్ఎస్ రాజేష్, కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎల్ఎఫ్ బాధ్యులు ఎంఎ సబీరాబేగం భారతి ప్రవల్లిక స్వరూప మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య మునిగడప వెంకటేశ్వరరావు భూక్యా శ్రీనివాస్ బోయిన విజయ్ కుమార్ సత్యనారాయణాచారి నాయకులు వాసిరెడ్డి మురళి కొమరి హన్మంతరావు, జక్కుల రాములు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు నేరెళ్ల రమేష్ గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అవినీతి బురదలో పాలకులు !

ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురద చల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భూములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటలతో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉం డవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గు లేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కోట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

# మేడారం మహా జాతరలో తప్పిపోతారనే భయం లేదిక..



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 19 (విజన్ ఆంధ్ర ): తెలంగాణా కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు. దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది.

మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్

జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (AI) ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు.

టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ : మేడారం 2.0'లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపో కుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు 'టీజీ-క్వెస్ట్?' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి.

13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు : అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది.

జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ : దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్-ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది.

క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్‌లతో తప్పిపోకుండా చర్యలు: పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

భద్రాచలానికి మహర్దశ.. అయోధ్యను తలపించేలా!

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు: తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్-టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



పాలేరు ఆర్సీ,19 జనవరి (విజన్ ఆంధ్ర): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కూసుమంచి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ. సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ ప్రారంభించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలగాటి రామనాథం, జిల్లా నాయకులు డాక్టరచవతీతీచంటూరి నాగరాజుచౌదరి, మండల ఉపాధ్యక్షుడు ఆడప్ప శివ, తెలుగు యూత్ అధ్యక్షుడు ఉప్పల ఉదయ్, రైతు సంఘం అధ్యక్షుడు తాళ్లూరి భాస్కరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవింద ఎల్లయ్య ,మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లబోయిన పిట్టయ్య, టి డి పి మండల పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదు

### క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి జిల్లా 19 జనవరి (విజన్ ఆంధ్ర): ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు వ్రాసే చీటీలో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ డీఎంహెచవతీచ డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచవతీచ డా శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పాలమూరుకు స్వర్ణయుగం

### సీఎం రాకతో అభివృద్ధి పండుగ


### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్, ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 19 (విజన్ ఆంధ్ర): పాలమూరు చరిత్రలో ప్రజా ప్రభుత్వంలో నేడు స్వర్ణయుగం ప్రారంభ మైందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా సీఎం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... పాలమూరు జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సుమారు రూ 1463 కోట్ల తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అని చెప్పారు.గతం లో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చొరవతో పాలమూరు కార్పొరేషన్ గా రూపాంతరం చెంది ఇంజనీరింగ్,లా కళాశాల తో పాటు నేడు నర్సింగ్ కళాశాలకు అనుమతులు లభించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.పాలమూరులో గత పాలకులు కమిషన్లకు కక్కుర్తి పడి దోచుకుని దాచుకున్నారని నేడు కాంగ్రెస్ హయాంలో జిల్లా వాసి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధికి చురుకైన అడుగులు పడుతున్నాయని సంజీవ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ప్రచార కార్యదర్శి సిజె బెనహర్, నాయకులు బాలస్వామి,రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 20న సీఎం కప్ టార్చ్ ర్యాలీ

### చిర్ర రఘు



భూపాలపల్లి జిల్లా 19 జనవరి (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన చీఫ్ మినిస్టర్ కప్ 2025 నిర్వహణలో భాగంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లాలోని అన్ని మండలాలో నిర్వహించడం జరిగింది. తేది 20.01.2026 న జిల్లా హెడ్ క్వార్టర్స్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ టార్చ్ ర్యాలీని జయశంకర్ విగ్రహం నుండి డా బిఆర్ అంబేద్కర్ స్టేడియం వరకు ఉదయం 9.30 గంటలకి నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల అధికారి చిర్రా రఘు తెలిపారు. కావున జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ , జనవరి 19,(విజన్ ఆంధ్రా ): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని వివరించారు. సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధ తో పరిష్కరించాలి

### అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప,జనవరి 19: (విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వారి తో పాటు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా,డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారంఅందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆరచవతీతీచస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

1)కాసినాయన మండలం వడ్డమాను గ్రామం కు చెందిన చంద్రశేఖర్ ఊర్లో ఉన్న మా భూమిని ఆక్రమించుకొని ఆన్లైన్ ఎక్కించుకున్నారని వాటిని రద్దుచేసి ఆ భూమిని సర్వే చేయించి మాకు ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 2)కడప చిన్న చౌకు కు చెందిన కె. పద్మావతీ దేవి తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. 3)పెండ్లిమర్రి మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బి. నాగరాజు తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ,డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్ కుమార్,మెప్మా పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేపీ దర్గా అభివృద్ధికి 12 కోట్లు మంజూరు

### వక్ఫ్ బోర్డు భవనం, బస్టాండ్, రోడ్ల నిర్మాణం

రంగారెడ్డి బ్యూరో, జనవరి 19(విజన్ ఆంధ్ర): జహంగీర్ పీర్ దర్గా సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. హెచ ఎడిఏ నిధుల కింద రూ.12 కోట్లను మంజూరు చేసినట్లు ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఫేస్ వన్ నిధుల ద్వారా ఈ రూ.12 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో బస్టాండ్ సౌకర్యం, వక్ఫ్ బోర్డు భవన నిర్మాణం, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ సయాద్ అజ్మత్ ఉల్లా ఉసేని మాట్లాడుతూౌబస్టాండ్ నిర్మాణానికి రూ.5 కోట్లు,సీసీ రోడ్లకు రూ.2 కోట్లు 47 లక్షలు, ఆఫీస్ కాంప్లెక్స్‌కు రూ.50 లక్షలు,ఆఫీస్ బిల్డింగ్‌కు రూ.50 లక్షలు,మల్టీ పర్పస్ హాల్‌కు రూ.50 లక్షలు, జేపీ దర్గా నుంచి ఇమూల్ నర్వ రోడ్డుకు రూ.2 కోట్లు 70 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనులన్నీ త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. జేపీ దర్గా పరిసర ప్రాంత ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో జేపీ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తాం. దర్గా పరిసర ప్రాంతాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోడేరు ప్రభుత్వ పాఠశాలకు తాళం వేసిన కాంట్రాక్టర్

ప్రభుత్వ పాఠశాల గేటుకు కాంట్రాక్టర్ తాళం వేయడంతో గంట సమయం బయటనే వేచి ఉన్న విద్యార్థులు

లక్షలాది రూపాయలను వడ్డీలకు తెచ్చి పాఠశాలలో భవనాలను నిర్మించాం!!

భవన గదులు నిర్మించి రెండేళ్లు గడుస్తున్న ప్రభుత్వం కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయి బిల్లులను మంజూరు చేయలేదు

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవనాన్ని నిర్మించిన ,కాంట్రాక్టర్ సురేష్

ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి, కాంట్రాక్టర్ సురేష్






కొల్లాపూర్ జనవరి 19 (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం, కోడేరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర /బాలికల పాఠశాల గేటుకు తాళం వేశాడు కాంట్రాక్టర్ సురేష్, ప్రాథమిక పాఠశాలలో 4 గదులతో పాటు వంటగది వాష్ రూమ్లను నిర్మించాలని,2023 నుండి బిల్లులను చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులను గురి చేస్తుందని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశాడు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో తెచ్చుకున్న డబ్బులకు వడ్డీలు కట్టలేక నరకయాతనను అనుభవిస్తున్నానని అందుకే, సోమవారం పాఠశాల కాంపౌండ్ గేటుకు తాళం వేసి నిరసన తెలిపానని కాంట్రాక్టర్ సురేష్ అన్నాడు. కాంట్రాక్టర్ పాఠశాల కాంపౌండ్ గేటుకు తాళం వేయడంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గంట సమయం పాఠశాల కాంపౌండ్ బయటనే వేచి ఉన్నారు. విషయం తెలుసుకున్న మండల ఎంఈఓ పాఠశాల వద్దకు వచ్చారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి మీకు రావాల్సిన పెండింగ్ బిల్స్ వివరాలను తనకు అందజేయండి అని జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తానని చెప్పడంతో కాంట్రాక్టర్ పాఠశాల గేటుకు వేసిన తాళాన్ని తీశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ సురేష్ మాట్లాడుతూ, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు 32 లక్షలు , బాయ్స్ స్కూలుకు ,ప్రైమరీ స్కూల్ కు 25 లక్షలు , బాలికల పాఠశాలకు 30 లక్షలు, ఇలా దాదాపు 98 లక్షల రూపాయల వరకు పాఠశాలలో పనులను చేశామని అందులో



42 లక్షలు గతంలో మంజూరు అయ్యాయని, మిగతా 48 లక్షలు రూపాయలను 2023లో పెండింగ్ బిల్స్ పెట్టామని నేటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రభుత్వం మమ్మల్ని నాన్న ఇబ్బందులకు గురి గురి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వానికి కనువింపు కలగాలని ఉద్దేశంతో పాఠశాల కాంపౌండ్ గేటుకు తాళం వేయడం జరిగిందని ఆయన తెలిపారు. దయచేసి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా పాఠశాల కాంట్రాక్టర్ల బిల్లులను మంజూరు చేస్తే మేము బాకీలు తెచ్చి కడుతున్న వడ్డీల నుండి బయట పడతామని ఆయన అన్నాడు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 19 (విజన్ ఆంధ్ర): కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులు, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు తీసుకువస్తోందని విమర్శించారు. ఒక వైపు సంక్షేమం పేరుతో మాట్లాడుతూనే కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీ వంటి బడా పెట్టుబడి దారులకు అప్పగించే కుట్ర జరుగుతోందన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా జరిగే ఉద్యమాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లు తీసుకువచ్చారని, వాటి వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నం కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేందుకేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెఎన్‌టియు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 19 (విజన్ ఆంధ్ర): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు జిల్లా రవాణా శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, జీబ్రా క్రాసింగ్‌ల వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించడం, వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సీట్‌బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూ డదని, అధిక దూర ప్రయాణాల్లో విశ్రాంతి అవసరమని తెలిపారు. శీతాకాలం, వర్షాకాలాల్లో వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని డీఎస్పీ తిరుపతి రావు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం. సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలలో కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్**

**విజన్ ఆంధ్ర దిన పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాయకులు**



మేడిపల్లి,జనవరి19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పత్రికలలో కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలకు సమాజంలో జరుగుతున్న మోసాలను తెలియజేసే బాధ్యత తమపై ఉందనికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం బోడుప్పల్ సర్కిల్ పరిదిలోని ఎస్ ఎస్ ఎస్ గార్డెన్ లో కాంగ్రెస్నాయకులు విజన్ ఆంధ్ర 2026 నూతన క్యాలెండర్ ను విజన్ ఆంధ్ర దినపత్రిక ప్రతినిధి మరాటి మల్లేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న నేరాలు,సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రజలకు తెలిపే విధంగా పత్రికలు పనిచేయాలన్నారు. పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉన్నది ఉన్నట్లుగా రాసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన పత్రిక అన్నారు. విజన్ ఆంధ్ర దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని అన్నారు. అనంతరం విజన్ ఆంధ్ర బృందానికి, ప్రజలకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంతరబోయిన కృపాసాగర్ ముదిరాజ్,వంగూరి సురెష్ యాదవ్,తదితరులు పాల్గోన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర): గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గద్వాల పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పీ శంకర్ నాయక్, ఆర్డీవో అలివేలు, కలెక్టరేట్ ఏ ఓ భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 19 (విజన్ ఆంధ్ర): మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ నందు 5 నెలల ఉచిత శిక్షణకు (GROUP-1,2,3&4 BANKING, SSC, RRB,) సంబంధించిన కరపత్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో డిగ్రీ అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు ఈనెల 30లోగా https://www.tsstudycircle.co.inµµ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

శిక్షణకు ఎంపికైన వారికి : (5) నెలల వరకు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి ఉంటుంది. శిక్షణ కాలం 150 రోజులలో 600 సెషన్లు (900 గంటల) నాణ్యమైన బితరగతుల భోదన ఉంటుంది. 2500/- విలువైన స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్, అందించబడును. మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్లో గత రెండు సంవత్సరాలలో 2023-24 లో 42 ఉద్యోగాలు, 2024-25 లో 52 ఉద్యోగాలు సాధించారు. కావున SC, ST, BC, Minority అభ్యర్థులు ఈ శిక్షణ ను వినియోగించుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి డి.సునీత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. పూర్తి వివరాలకు: 8977340006, 8309657774 సంప్రదించాలని వారు కోరారు

## పత్రిక ప్రజలకు -ప్రభుత్వానికి వారధి లాంటిది

**విజన్ ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సపల్ కమిషనర్ సి ఎచ్. సైదులు**




గద్వాల జనవరి 19 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సపల్ కమిషనర్ సైదులు విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని. ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నిజాయితీగల వార్తలతో, నిర్మాణాత్మక విమర్శలతో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుంది. అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె. సురేష్, భాస్కర్, మహేంద్ర,మేడికోండ రవి,మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు మైల నర్సింహ్మా

**కాలనీ సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ శైలజ కు వినతి పత్రం**



మేడిపల్లి జనవరి 19( విజన్ ఆంధ్ర): దేవేందర్ నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని మైల నర్సింహ్మా కోరారు. సోమవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని డీప్యూటీ కమీషనర్ ఎ శైలజా కు వినతి పత్రం అందజేశారు. నూతన కాలనీ కమిటీ ఎన్నికైన సభ్యులు కమీషనర్ శైలజా ను శాలువాతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని ప్రారంభించింది. మా కాలనీలో ప్రధాన సమస్యలు తీవ్రంగా ఉన్నవి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వస్తుండడం. అనేక వీధుల్లో రోడ్లు చెడిపోవడం వలన వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధిదీపాలు సరిగా పనిచేయక రాత్రి సమయంలో అసురక్షిత పరిస్థితి నెలకొనడం. చెత్త సక్రమంగా తొలగించకపోవడం వలన దుర్వాసన,ఆరోగ్య సమస్యలు తలెత్తడం, త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటం. ఈ సమస్యల కారణంగా కాలనీ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కావున దయచేసి సంబంధిత అధికారులను ఆదేశించిపై సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీ అభివృద్ధికి మీ సహకారిచాలని కోరారు. కమీనర్ సానుకూలంగా స్పందించింది మీ కాలనీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. దేవేందర్ నగర్ కాలనీలో ఫంక్షన్ హాల్ కు 50 లక్షల కు ప్రపోజ్ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మైల నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి బోడగళ్ళ సదానంద్, కోశాధికారి మరాటి మత్స్యగిరి, ఉపాధ్యక్షుడు దండు రమేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 51 ఫిర్యాదులు

**- ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి**


**-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో, జనవరి 19 (విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని వారు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ సి. ఎం. కప్ క్రీడా పోటీలను షెడ్యూల్ ప్రకారం (గ్రామ,మండల/ మున్సిపాలిటీ,నియోజకవర్గ,జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు,ఎం.ఈ.ఓ లు,హెడ్ మాస్టర్ లు సమన్వయం తో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు . ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామ స్థాయిలో, తరవాత 28 నుండి 31 వరకు మండల/మున్సిపల్ స్థాయిలో, పిబ్రవరి 3 నుండి 5 వరకు నియోజకవర్గంలో,ఫిబ్రవరి 9 నుండి 12 జిల్లా స్థాయిలో నిర్వహించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు జిల్లా అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీ లు పూర్తి చేసి విద్యా ఐ అప్ లో నమోదు చేయాలని సూచించారు. సమావేశం లో డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్,స్పెషల్ డిప్యూట్ కలెక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 19, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి నూతన జోనల్ కమీషనర్ గా నియమితులైన సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ని సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి



నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధి కోసం నూతన సర్పంచులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

అలంపూర్ జనవరి 19(విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్?ల పాత్ర కీలకమని,ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్?లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్?లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణలో భగంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని, ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ రోజు నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను, విధులు,బడ్జెట్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు,ప్రభుత్వ పథకాల వినియోగం,అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని,డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. సర్పంచ్‌ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంగన్?వాడీ కేంద్రాలను పర్యవేక్షించి,ఆరోగ్యం, పోషకాహారం,ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు.నీతి ఆయోగ్?లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకున్నప్పటికీ, చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి,ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు. గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి,అభివృద్ధికి నిరంతర కృషి , స్థిరమైన పని అవసరమని తెలిపారు.గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో





ఇంటికి రూ. 5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఈ విధమైన రాష్ట్ర,కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులైన గ్రామ ప్రజలకు పూర్తిగా చేరేలా సర్పంచ్‌లు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సర్పంచ్‌ల బాధ్యత అని తెలిపారు. గ్రామస్థాయిలో జనన సర్టిఫికెట్లు,తాగునీటి సరఫరా,మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రతి వారంలో ఒక గంట సమయాన్ని సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్పంచ్ ఆలోచనలో వచ్చిన మార్పు జిల్లా స్థాయిలో ఐదు లక్షల ప్రజలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్?లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.గతంలో గ్రామాల్లో డంప్ యార్డులు, ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు, చెట్లు నాటడం, క్రీడా మైదానాలు,శ్మశాన వాటికలు వంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టామని తెలిపారు.రాబోయే ఐదేళ్లలో విద్య, వైద్యం, మహిళల సాధికారత,రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రణాళికలు రూపొందించుకొని పంచాయతీ సెక్రటరీల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు తదితర పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. రాష్ట్రపతి తర్వాత చెక్ పవర్ ఉన్నది సర్పంచ్‌లకేనని పేర్కొంటూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. బేధాభిప్రాయాలు లేకుండా సర్పంచ్‌లు,వార్డు సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు.చేను బాటల అభివృద్ధి కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేశామని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు ఐక్యతతో పనిచేస్తే గ్రామాలు మరింత ముందుకు వెళ్తాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తేలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్,బెటాలియన్ కమాండెంట్ జయరాజు, సర్పంచులు,ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఆంధ్ర" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఐనవోలు తహిసీల్దార్ విక్రమ్ కుమార్...



హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ): విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం రోజున ఐనవోలు మండల తహిసీల్దార్ కె.విక్రమ్ కుమార్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అయన మాట్లాడుతూ, ముందుగా విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికల యాజమాన్యానికి మా తరఫున నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. 2026 కొత్త సంవత్సర క్యాలెండర్ చాలా రంగురంగుల పీజీలతో, నూతనత్వంతో సంక్రాంతి పండగల నయా సోయగాలతో పేజీలను తీర్చిదిద్దటం చానా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యంతో పాటుగా వరంగల్ జిల్లా బ్యూరోలైన శోభన్ బాబు ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ క్యాలెండర్ చాలా అందంగా ఉందని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో విజన్ ఆంధ్ర దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతూ రాబోవు రోజుల్లో అత్యంత శక్తివంతమైన పత్రికగా ఎదగాలని విక్రమ్ కుమార్ ఆకాంక్షించారు.

## రాబోయే స్థానిక సంస్థల మున్సిపల్ ఎలక్షన్స్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- జాజుల శ్రీనివాస్ గౌడ్**



మల్కాజిగిరి, జనవరి 19, (విజన్ ఆంధ్ర): ఇచ్చిన హామీ మేరకు రాబోయే స్థానిక సంస్థల మున్సిపల్ ఎలక్షన్స్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్ లు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సహకార సంఘం అధ్యక్షుడు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తాటికొండ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో సోమవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం స్థానిక సంస్థల మున్సిపల్ ఎలక్షన్స్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమలు చేయని పక్షంలో ఈ ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, శ్యాం కుర్మా విక్రం, శ్రీనివాస్,అనంత బ్రహ్మచారి, వలబోజు నరసిం హచారితో పాటు భారీ ఎత్తున మహిళలు, అన్ని కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో యోగి వేమన 101 జయంతి వేడుకలు







బద్వేలు, జనవరి 19, (విజన్ ఆంధ్ర) అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగి వేమారెడ్డి 101 వ జయంతి కార్యక్రమాన్ని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటం అని అలాగే యోగి వేమారెడ్డి పేరు తెలియని వారు ఉ ండరని ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని ఆయన అన్నారు 17 వ శతాబ్దంలో ఆనాటి సమాజంలోని అసమానతలను తొలగించుటకు తనదైన శైలిలో పద్యాలతో అప్పటి సామాజిక పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అనంతరం విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గడి పుల్లమ రాజు మాట్లాడుతూ వేమన అక్షరాయుధంతో సామాజిక విప్లవం తెచ్చిన సహజ కవి అని ఈయన మూడు వేలకు పైగా పద్యాలు రచించిన మహాకవి అని కులమతాలకు అతీతంగా అందరిని అభిమానించేవాడని ఆయన కొనియాడారు అనంతరం విశ్రాంత ఉద్యోగులు రామసుబ్బయ్య, ముండ్లపాటి పిచ్చయ్య ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ యోగి వేమారెడ్డి తన జీవితంలో కొన్ని అసమానతలను తొలగించుటకు ఎంతగానో ప్రయత్నించారని వారి పేరు మీద పాఠ్యపుస్తకంలో ఒక పాఠ్యాంశం ఉండేదని మన చిన్నతనంలో ప్రతి ఒక్కరం వాటిని చదువుకున్న వారమేనని వారన్నారు . అనంతరం అఖిలభారత రెడ్డి సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చవ్వా వెంకట రామారెడ్డి, ఉపాధ్యక్షులు బిజివేముల మోహన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగులు పుల్లయ్య, ఊరిబిండి నారాయణరెడ్డి, వాకమల్ల రాఘవరెడ్డి, ప్రభాకర్ రాజు, గంగన్న, ఆనందరావు, ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, నాగ మల్లారెడ్డి, బిజెపి నాయకులు సుధాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శికామణి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 'ఎన్టీఆర్' చేసిన సేవలు చిరస్మరణీయం: కందికంటి అశోక్ కుమార్ గౌడ్



మల్కాజిగిరి, జనవరి 19,(విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగు ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామా రావు 30 వ వర్ధంతి సంద ర్భంగా ఆదివారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సఫిల్ గూడ, గాంధీనగర్ లలోని ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి, రాజకీయాలపై ఆసక్తి, చైతన్యం పెంచిన గొప్ప నెత ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజల వద్దకు పాలనతో అభివృద్ధి, సంక్షేమానికి ఆయన పూల బాట వేశారని తెలిపారు. మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన వాటా కల్పించారని, రెండు రూపాయలకే కిలో బియ్యం అమలు చేసి పేదలకు తిండి పెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ , కరణం గోపి, డివిజన్ అధ్యక్షులు బిగుళ్ల శ్రీనివాస్, భిక్షపతి గౌడ్, బుర్ర రాజు గౌడ్, రమేష్, నర్సింగ రావు, టిక్క ప్రకాష్, ప్రతిభ, నర్సమ్మ, నాగమణి, టీఎన్ టీయూసీ యాదగిరి, సుందర్, సుమన్ బాబు, సుధాకర్, లక్ష్మణ్, భాస్కర చారి,ఈశ్వర్, మధు, శ్రీనివాస్, కృష్ణ, రాజు, మహేష్, రత్నభూషణ్, మోహన్ పాల్గొన్నారు

## శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవముల పారంభోత్సవం:ఇఓ.దీప్తి



అలంపూర్ జనవరి 19(విజన్ ఆంధ్ర): శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవముల పారంభోత్సవ కార్యక్రమములో భాగంగా సోమవారం శ్రీ స్వామి వారి ఆనతి స్వీకరణ, మహా గణపతి పూజ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమములు నిర్వహించబడినవి. సాయంత్రం ధ్వజా రోహణము కార్యక్రమము నిర్వహించబడునుని అలయాల కార్యనిర్వహణాధికారి దీప్తి తెలియజేశారు.

## ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 19 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.... పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు.

'ప్రజావాణి' కి 250 దరఖాస్తులు : ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్య మిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి. అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## అన్ని కాలనీలలో కనీస వసతులు కల్పిస్తా : ప్రేమ్ కుమార్, కార్పొరేటర్



మల్కాజిగిరి, జనవరి 19 (విజన్ ఆంధ్ర): అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పిస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తి బ్యాంక్ కాలనీలో 12 లక్షల రూపాయలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆదివారం ఆయన, కాలనీ వాసులతో శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయించి, వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ సభ్యులు శంకర్, నాగేశ్వర రావు, సుకుమార్, సంతోష్, రమణమూర్తి, సోమయ్య, మోహన్, శ్రీనివాస్, జైపాల్, సాల్మాన్ రాజ్, తేజ, రవి ప్రకాష్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు

## వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ సజావుగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర): మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంగళవారం నిర్వహించే వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత ఉన్నతాధికారులు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్సో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇదివరకే గ్రామీణ ప్రాంతాల మహిళ సంఘాల సభ్యులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 70 మునిసిపాలిటీల్లో మెప్మా ఆధ్వర్యంలో మహిళా



స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం కొన్ని మున్సిపాలిటీలలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, మిగిలిన మునిసిపాలిటీల్లో మంగళవారం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని సాధారణ మహిళలకు సైతం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటే చీరలు పంపిణీ చేయాలన్నారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. గద్వాల ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ బి. ఎం. సంతోష్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరలు, వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణి కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఇతర అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ పాల్గొన్నారు.

## అన్ని కాలనీలలో వేగవంతంగా అభివృద్ధి పనులు -కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి



మల్కాజిగిరి, జనవరి 19, (విజన్ ఆంధ్ర): వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని వాజ్ పేయ్ నగర్ లో జె కె కాలనీ లో 16 లక్షల రూపాయలు అంచనా వ్యయ్యంతో నూతనంగా చేపట్టనున్న రోడ్ పనులకు కొబరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో సమస్యలను గుర్తించి ప్రజల అభ్యర్థన మేరకు పరిష్కారా నికి తగిన చర్యలు తీసుకోవ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

# దోషులు ఎవరు..? నిర్దోషులు ఎవరు...?

- వెలుగు కార్యాలయంలో వెలుగులోకి దొంగలు..?
- డ్వాక్రా సంఘంలో 7,53,799 రూపాయల కుంభకోణం....
- వెలుగు లోకి వస్తున్న వెలుగు కార్యాలయ సిబ్బంది అక్రమాలు..
- లబోదిబోమంటున్నా బాధితులు..
- శ్రీనిధి కుంభకోణంలో చేతివాటం చూపించింది ఎవరు..?
- మొత్తం సీసీ నే బాధ్యులు అంటున్న వివో ఏ వల్లెపు కుమారి
- పై అధికారులు రంగంలోకి దిగి సమస్యకు పరిష్కారం చూపాలని బాధితుల ఆందోళన.



పినపాక, (విజనఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక వెలుగు ఆఫీస్ లో జరుగుతున్న అక్రమాలపై విజన్ ఆంధ్ర అందిస్తున్న ప్రత్యేక కథనం.. చిలికి చిలికి గాలి వానలా మారిన గోపాలరావుపేట శ్రీనిధి వ్యవహారం. రెండు సంవత్సరాలుగా మూలుగుతున్న ఈ సమస్య సీసీ రమేష్ బదిలీ అవ్వడంతో వెలుగులోకి వచ్చింది.డ్వాక్రా సమాఖ్య (వి వో ఏ)చేతివాటం చూపించిందా లేదా అంత సీసీ వ్యవహారమేన అనే విషయాలు బహిరంగం కావలసి ఉంది. వివరాలిలా ఉన్నాయి గోపాలరావుపేట గ్రామ వివో ఏ వల్లె పు కుమారి ఆధ్వర్యంలో 10 మహిళా సంఘాల గ్రూపుల నుండి సుమారు 100 మంది మహిళల శ్రీనిధి 753,799 రూపాయలు శ్రీనిధి ఖాతాలో జమ చేయాల్సిన పైసలను గ్రామ వివో ఏ చేతివాటం చూపటంతో ఒకటి కాదు రెండు కాదు అక్షరాలా ఏడు లక్షల 53,799 రూపాయలు పక్కదారి పట్టాయి. ప్రస్తుత సిసి వెంకటలక్ష్మి సోమవారం గోపాలరావుపేటలో ఓ ఇంట్లో మీటింగ్ పెట్టి డ్వాక్రా సంఘాల సమక్షంలో గ్రామ వివో ఏను నిలదీసింది దీనికి బాధ్యురాలివి నువ్వేనని ఈ డబ్బులు మొత్తాన్ని నువ్వే చెల్లించాలని బహిరంగంగా ఆమె అన్నారు. గ్రామ వివో ఏ కుమారి నేను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు అని బదిలీ అయిన సీసీ రమేష్ కు డబ్బులు అప్పగించానని మొత్తం సిసి రమేష్ ఈ తతంగానికి కారణమని ఇంత పెద్ద నింద నామీద వేసి నన్ను ఒక్కదానినే దోసిరాలును చేయొద్దని అన్నారు. ఈ తతంగం అంతా విన్న మహిళా సంఘాలు ఎవరు నిర్దోషులు ఎవరు దోషులనే తేలిక ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇది ఇలా ఉండగా గతంలో ఇదే గ్రామపంచాయతీలో తోగ్గూడెం గ్రామానికి చెందిన రామటెంకి సమ్మయ్య అనే వ్యక్తి పై అధికారులు నన్ను మోసం చేశారంటూ సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే ఇదే వెలుగు ఆఫీస్ లో మరో కుంభకోణం జరగడం ఆసక్తికరంగా మారింది. ఇన్ని సంవత్సరాల నుండి ఇంత జరుగుతున్నా ఎందుకు వెలుగు అధికారులు ఇలాంటి తప్పులకు అవకాశం ఇస్తున్నారనే ప్రశ్న ప్రజల మదిలో మెదులుతుంది.

సీసీ వెంకటలక్ష్మి వివరణ: వెలుగు కార్యాలయ సిసి వెంకటలక్ష్మి ని విజన్ ఆంధ్ర వివరణ కోరగా తప్పిదం అంతా వి ఓ ఏ వల్లెపు కుమారిదే అని శ్రీనిధి మహిళా సంఘాలకు ఎలాంటి అన్యాయం జరగదని అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

బదిలీ అయిన సిసి రమేష్ వివరణ అడగగా: నా నుండి ఎలాంటి తప్పు జరగలేదని వివో ఏ కుమారి నాపై నింద వేయడం సరికాదన్నారు. ఐదు లక్షలు ఆధారాలు లేకుండా నాకిచ్చాననటం విడ్డూరంగా ఉందని అన్నారు. నా నుండి ఎలాంటి తప్పు జరిగిన నేను బాధ్యత వహిస్తానని అన్నారు. కాగా 2025 మార్చి లెక్కల సమయం విషయం బయట పడగా మహిళా సంఘాల సమక్షంలో ఆమె తప్పు చేశానని ఒప్పుకున్నట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని అన్నారు. వల్లెపు కుమారి గ్రామ వివో ఏ: డ్వాక్రా సంఘాలు నాకు అప్పు కట్టినది వాస్తవమే వారిచ్చిన అప్పుని ప్రతి రూపాయిని నేను మా పై అధికారులు అయిన సీసీ రమేష్ కు ఎప్పటికప్పుడు అందించాను.కానీ ఇప్పుడు ఒకేసారి ఏడు లక్షల 50 వేల రూపాయలు అప్పు ఉంది నువ్వు చెల్లించాలంటే నేను ఏమి చేయలేని పరిస్థితి తప్పు ఎక్కడ జరిగింది అనే విషయాన్ని పై అధికారులు పరిశీలించి నాకు న్యాయం చేయాలని అన్నారు. ఏది ఏమైనాప్పటికీ వెంటనే పై అధికారులు స్పందించి చైత్ర స్థాయిలో పరిశీలించి పక్కదారి పట్టిన ఏడు లక్షల 53,799 రూపాయలపై ఎవరెవరి హస్తం ఉందనే విషయాన్ని తేల్చి బాధిత డ్వాక్రా సంఘాలకు న్యాయం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## గాజుల రామారం, రావి నారాయణరెడ్డి నగర్ ఆలయ వార్షికోత్సవాలకు ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజుల రామారం శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి ఆలయ వార్షికోత్సవం అలాగే రావి నారాయణరెడ్డి నగర్‌లోని శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ కి వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికలను మర్యాద పూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గాజుల రామారం, రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంతాల్లో నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ పద్ధతుల్లో వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పైన దృష్టి సారిస్తా

### - ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే హరిత ఐఏఎస్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా కే హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు శనివారం జరిగిన బదిలీలో ప్రభుత్వ, ఆర్థిక శాఖ ప్రత్యేక సెక్రటరీగా ఉన్న కే. హరిత (2013 బ్యాచ్) కొమురంభీం అసిఫాబాద్ జిల్లాకు కలెక్టర్ గా నియమితులయ్యారు. ఇక్కడ కలెక్టర్ గా పనిచేస్తున్న వెంకటేశ్ ధోత్రే తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీ ఓ గా బదిలీ అయ్యారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 19 (విజన్ ఆంధ్ర ): జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను చేయాలని అర్.డి. ఓ ను ఆదేశించారు. వేదిక వద్ద త్రాగునీరు,పారిశుధ్యం నిర్వహణ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.సౌండ్, సిస్టం ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను ఆదేశించారు. .వివిధ శాఖల అభివృద్ధి ప్రగతి నివేదికలు ముఖ్య అతిథి సందేశం కొరకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందచేయాలని సూచించారు ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని డి.అర్.ఓ కలెక్టరేట్ ఏ.ఓ.ను ఆదేశించారు.పోలీస్ గౌరవ వందనం పోలీస్ శాఖ ఏర్పాట్లు చేయాలని సూచించారు జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి. ఈ . ఓ.ను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 ను వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అగ్ని ప్రమాద నివారణకు అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద చేయుటకు వివిధ శాఖల అధికారులు ఈ నెల 21 లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితా అంద చేయాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు మధు సూదన్ నాయక్,,అర్.డి. ఓ నవీన్,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,సి.పి.ఓ రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## మహిళలు స్వయం శక్తితో పైకి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు






నల్గొండ బ్యూరో జనవరి 19(విజన్ ఆంధ్ర): సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎసచవతీతీచల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం ,రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇన్ఫలు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని,చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని, ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50 మంది మహిళలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు తోపాటు ,వారి అభ్యున్నతికి కుటుంబాల తోడ్పాటుకు అనేక కార్యక్రమాల అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థికంగా వారు నిలదొక్కునేందుకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నదని, ఇది మంచి అవకాశం అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023- 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 2872 స్వయం సహాయక సంఘాల మహిళలకు 11.38 కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయలను స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు మున్సిపాలిటీలలో ఇందిరమ్మ చీరల పంపిణీ సైతం చేపట్టడం జరిగిందని,సోమ, మంగళవారం వరకు వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు లక్ష్యాన్ని మించి 165 శాతం బ్యాంక్ రుణాలు అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇందిరా మహిళా చీరల పంపిణీలో భాగంగా నల్గొండ పట్టణంలో 20 వేల చీరలు పంపిణీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు.కాగా పట్టణ స్థాయి స్లం ఫెడరేషన్ అధ్యక్షురాలు జయమ్మ, లావణ్యలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎన్ పీ ఆర్ డీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఉమ్మర్ ఖాన్



మల్కాజిగిరి, జనవరి 19, (విజన్ ఆంధ్ర): వికలాంగులు హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి.ఉమ్మర్ ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం నేరేడ్ మెట్ లోని విద్యా సంస్థల ప్రాంగణంలో ఎన్ పీ ఆర్ డీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా వికలాంగులు పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు కాలరస్తున్నారని విమర్శిం చారు. వికలాంగుల సంక్షేమానికి ఉన్న చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. పాలకుల విధానాల వల్లే సమాజంలో వికలాంగులు ద్వితీయ శ్రేణి పౌరులుగా బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఉన్నత విద్యా అవకాశాలు లేక వికలాం గులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాట్లు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదన్నారు. వికలాంగుల కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, వికలాంగులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల హక్కుల సాధన కోసం ఎన్ పీఆర్ డీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఎన్ పీ ఆర్ డీ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు కె.వెంకట్, యం. అడివయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వికలాంగులను మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి 25 నెలలు అవుతున్న పెన్షన్ పెంచడం లేదన్నారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది చేయూత లబ్ధిదారులు ఎదురు చూస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని వాపోయారు స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నాగలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలయ్య పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన వేములూరి వెంకటేశ్వర్ తన కూతురుకు గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.. చింతలమానేపల్లి మండలం నందికొండ గ్రామానికి చెందిన టాకిరే పద్మ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం రాంజీ గూడా గ్రామానికి చెందిన కోవ సుమిత్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం దుబ్బాగూడ గ్రామానికి చెందిన పెందూర్ జంగు తన పెద్దనాన్న పేరిట ఉన్న పట్టాలో తమ వాటా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన నరులే గను తన పేరిట పట్టా గల భూమిని ఆన్ లైన్ లో మిస్సింగ్ అయినందున వివరాలు నమోదు చేసి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ కు చెందిన ఆనంద్ రావు తన తండ్రి పేరిట గల పట్టా భూమిని విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ - 2026 రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి జిల్లా, జనవరి 19, ( విజన్ ఆంధ్రప్రతినిధి) : రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ – 2026" అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసు స్టేషన్ల పరిదిలో ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత, ప్రమాదాల నివారణ వంటి అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విదిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని, రోడ్లపై పాదాచారులకు ప్రాధాన్యతను ఇవ్వవాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవరాదని, మద్యం మత్తులో ఏకాగ్రతను కోల్పోయి ప్రమాదాలకు దారితీయవచ్చు అన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పైడిపల్లి



పినపాక, జనవరి 19 (విజన్ ఆంధ్ర) : జానంపేట గ్రామానికి చెందిన కొమరం నాగేశ్వరరావు ఇటీవలే తన గుడిసెకు నిప్పు అంటుకొని ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం విధితమే. దీనితో మృతుడు నాగేశ్వరరావు భార్య సరోజిని, నలుగురు సంతానం అంజలి,అక్షిత, ప్రశాంతి, గాయత్రి లు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న మహర్షి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోలం శ్రీనివాసరావు ఆదివారం పైడిపల్లి వెంకట కృష్ణయ్య ఫౌండేషన్ నిర్వాహకులు, హైకోర్టు న్యాయవాది పైడిపల్లి చైతన్య దృష్టికి తీసుకువెళ్లారు. ఆదివాసి కుటుంబం, ఐదుగురు అనాథలుగా మారడంతో చలించిన పైడిపల్లి వెంకట కృష్ణయ్య ఫౌండేషన్ నిర్వాహకులు, హైకోర్టు న్యాయవాది పైడిపల్లి చైతన్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.అలాగే వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొంతమంది దాతలు స్పందించి మృతుడు నాగేశ్వరరావు కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో విష్ణు, చందు, సతీష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు భోజన సదుపాయం

**- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆర్ఎం సరి రామ్.**




ఖమ్మం, జనవరి 19 ( విజన్ ఆంధ్ర) : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సేవలు అందించేలా టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ శ్రీ సరి రామ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో విధుల్లో నిమగ్నమయ్యే ఆర్టీసీ ఉద్యోగులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పండుగ రోజులలో అదనపు విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు రీజినల్ మేనేజర్ తెలిపారు. ఖమ్మం ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరికీ భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, పండుగ వేళల్లో తమను ఆదరించి భోజన సదుపాయం కల్పించిన రీజినల్ మేనేజర్ సరి రామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఉత్సాహం మరింత పెరిగిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా అధికారులు ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. జిల్లాలో మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్డిఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలి




ఖమ్మం, జనవరి 19( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో ముందుండాలని ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.సోమవారంనాడు జాతీయ సేవా పథకం – సోషల్ సైన్సెస్ యూనిట్ ఆధ్వర్యంలో రఘునాథ పాలెం లో వారం రోజుల పాటు నిర్వహించనున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో పాల్గొంటున్న విద్యార్థులకు సందేశాన్ని అందించారు. గ్రామ స్థాయిలో లో విద్య , ఆరోగ్యం, అక్షరాస్యత, రైతులు పండిస్తున్న పంటలు, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలతో పచ్చదనం–పరిశుభ్రతలపై అధ్యయనం చేయాలని సూచించారు.తద్వారా సామాజిక అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలని తెలిపారు.కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.పిచ్చయ్య, ఎగ్జిమినేషన్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి, ఎకనామిక్స్ విభాగాధిపతి డా.లక్ష్మణరావు, అధ్యాపకులు కె.రవికుమార్,డా.వై.రవివర్ధన్,డా.ఎం.వి.రమణ,డా.వేణుమాధవ్,డా.ఉదయలక్ష్మి, పి.నరసింహారావు నాగలక్ష్మి, అప్పారావు,వీరన్న , శ్రీనివాస్ అభిజిత్,ఎన్.ఎస్.ఎస్ వాలింటర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస

పాలేరు ఆర్సీ జనవరి 19 (విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఆపరేషన్ ఆకర్ష్. లక్ష్యం ఏదులాపురమే!

రాబోయే ఎన్నికల్లో ఏదులాపురం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం.అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, తీగల శివ, దుంపల నాగరాజు, బొబ్బల రాంబాబు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా!

**-ఆత్మీయ విందు ఇచ్చిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం, జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులుడ ఆత్మీయ ఆతిథ్యండ సంప్రదాయ పరిమళండ ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసుడనోరూరించే రొయ్యల ఇగురుడచేపల కూరడ అదిరిపోయే మటన్ ఫ్రైడప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు. ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా



ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.

మాంసాహారం..శాఖాహారం రెండూ విశేషమే

మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్‌కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.

శాలువా సత్కారం...హస్తకళా బహుమతి

భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

# నూతనంగా ఎంపికైన సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 19 జనవరి : సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(చీూజ– జవత్ఖుతీ) లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ అర్జిఎస్ఏ మరియు టిజిఐఆర్ డి వారి ఆధ్వర్యం లో నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లాకలెక్టర్కె. హైమావతి. ముందుగా జ్యోతి ప్రచోదన చేసి జాతీయ గీతాలాపనతో కార్యక్రమంన్నీప్రారంభించారు.ఈ శిక్షణ లో 5 రోజుల పాటు ఆయా మండలాల గ్రామాలకు సెక్షన్ ల వారిగా అధికారులచేగ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ గూర్చి శిక్షణ అందించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిపిఓ వినోద్ కుమార్, అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి సర్పంచులందరికి దేవుడు ఇచ్చిన ఒకసువర్ణఅవకాశం.ఈ అవకాశాన్ని అతి పవిత్రంగా భావించాలని గ్రామపంచాయతీలో ఏ పని చేసిన నిబద్ధతో చెయ్యాలని తెలిపారు. మీరందరూ రకరకాల కష్టాలు పడి ఉన్నత స్థాయికి చేరుకున్నారు.మీ గ్రామంలో ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఎలాతీర్చిదిద్దడానికి ఒక ప్రణాళికను రూపొందించు కోవడానికి శిక్షణ తోడ్పడుతుంది. గ్రామపంచాయితీలో డ్రింకింగ్ వాటర్, పారిశుద్యం, సీసీ రోడ్లు ఒక మొదటి ప్రాధాన్యత గా భావించాలని గ్రామాల్లో ప్రజలను డ్రై డే జరుగుతుందా అని పర్యవేక్షణ చెయ్యాలని సూచించార వచ్చే ఆదాయం గ్రామాల్లో పలు పన్నులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల గ్రాంట్ లు అన్ని చూసుకుని ఖర్చు చేసే బాధ్యత మీది. గ్రామాల్లో ఏ పని చేసిన వార్డు సభ్యుల



ఆధ్వర్యంలో పంచాయతీ తీర్మానాల ఆధారంగానే పారదర్శకంగా పనిచేయాలని గ్రామ అభివృద్ధికి ఎల్లపుడు కృషి చెయ్యాలని ఈఅవకాశాన్నె సక్రమంగానిర్వహించుకోవాలని తెలిపారు.గ్రామాల్లో ఏదైనా తప్పులు చేస్తే ప్రజలు ఎల్లపుడు గమనిస్తూ ఉంటారు. మనకు మనమే న్యాయ నిర్ణేతగా అనుకొని మీరు చేసే కార్యక్రమాలు పదిమందికి ఉపయోగపడేలా పది కాలాల పాటు మీరు చేసిన పనులకు గుర్తింపు లభించేలా పని చెయ్యాలని తెలిపారు.మహిళ సర్పంచులకు సూచన పెత్తనం అనేది మీ భర్తల చేతికిఅందించకుండా మీరు కూడా ప్రతి చాలా శ్రద్ధగా నేర్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలోనే ఉత్తమమైన గ్రామాలుగా ఎంపిక కావడానికి, ప్రభుత్వం అందించే పలు పథకాలను ప్రజలకు అందించడానికి నిరంతరం కృషి చెయ్యాలని గ్రామ అభివృద్ధి తోడ్పడాలని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించే పలు కార్యక్రమాల తెలియజేసే పలు స్టాల్ లను ప్రారంభించి ప్రతిదీ సర్పంచులకు క్లుప్తంగా అర్థం అయ్యేలా వివరించాలనిఅధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం సభలో ప్లే కార్డు ప్రదర్శన



ఖమ్మం జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం మద్దెలపల్లి లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్లే కార్డులను ప్రదర్శించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని గత అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రులు చుట్టూ పలుమార్లు తిరిగినా కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తో పాటు పలువురు జర్నలిస్టులు ప్లే కార్డులను సీఎం సభలో ప్రదర్శించటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తోపాటు స్టేజి పైన ఉన్న మంత్రులు అందరూ ప్లే కార్డులను గమనించినప్పటికీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రస్తావించకుండా వెళ్లిపోయారు. ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు కల్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తాగునీటికి ముందస్తు చర్యలు చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా సంబంధిత అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జల జీవన్ మిషన్, జిల్లా నీటి పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమన్వయ సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి ఒకటవ తేది నుండి 20 వ తేది వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్, హర్ ఘర్ జల్, తదితర కార్యక్రమాలు తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు. ఈ నెల మూడవ వారంలోగా ప్రతి మండలంలో ఒక ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలో గ్రామ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన పూర్తి తాగునీటి సమాచారాన్ని ఈబి పంచాయతీ డాష్ బోర్డులో జనవరి 26 లోగా అప్లోడ్ చేసేలా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు లేనప్పటికీ సరఫరా లో ఆకస్మికంగా వచ్చే ఇబ్బందులను అప్పటికప్పుడు పరిష్కరించేలా ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న వివిధ త్రాగునీటి పథకాలు, వాటి నిర్వహణ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహనతో పని చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే వివిధ తాగునీటి పథకాలకు నిధులను పొందడం జరుగుతుందన్నారు. ఫలితంగా భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పౌరుడికి అవసరమైన నీటి సరఫరా చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో రవి కుమార్ ఇ ఇ , మిషన్ భగీరథ, డి ఈఈలు ఆయా మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి కి 75 దరఖాస్తులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19(విజన్ ఆంధ్ర) : కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా హెల్త్ చెకప్ శిబిరం ప్రారంభించిన ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా పోలీస్ యంత్రాంగం, జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ అధికారుల వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన “మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని“ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు , జిల్లా ఎఆర్ విభాగం, హోం గార్డులకు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యాన్ని, దృఢత్వాన్ని నింపడమే ఈ మెగా శిబిరం యొక్క ముఖ్య



ఉద్దేశ్యమని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం సిబ్బందికి ఈసిజి, రక్తపోటు (బీపీ), షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు.. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణులు), ఆర్థోపెడిక్ (కీళ్ల వ్యాధి నిపుణులు), కార్డియాలజిస్ట్ (గుండె సంబంధిత నిపుణులు), డెంటల్ కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం సిబ్బందికే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాక, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “ఆరోగ్యమే మహాభాగ్యం“ అనే సూక్తి పోలీస్ వృత్తిలో ఉన్నవారికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించకూడదని, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం తగినంత విశ్రాంతికి సమయం కేటాయించాలని తెలిపినారు. కేవలం జబ్బు పడినప్పుడు మాత్రమే కాకుండా, ఇలాంటి ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో రాబోయే తీవ్ర అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి, డిఆర్‌సిబి డీఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ఇట్టి కార్యక్రమం లో ప్రభుత్వ హాస్పిటల్,కంటినెంటల్, డాక్టర్ ఐ అగరర్వాల్, మాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ ల డాక్టర్ లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, పలువురు సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం - షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19(విజన్ ఆంధ్ర) : మహిళా సాధికారతకు 'చేయూత'.. కామారెడ్డిలో వడ్డీ లేని రుణాల సందడి! 582 సంఘాలకు ₹1.91 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం జనసందడిగా మారింది.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, 582 స్వయం సహాయక సంఘాలకు కలిపి రూ. 1,91,83,496 (ఒక కోటి 91 లక్షల 83 వేల 496 రూపాయల) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం ప్రతికుటుంబానికి వెన్నెముక మహిళ, ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి ఆడపడుచు ఆర్థిక స్థితిగతులపైనే ఆధారపడి ఉంటుంది. మీరు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోంది.ఈ నిధులు మీ వ్యాపారాలకు, మీ పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి కావాలి.గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు పడ్డ ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు ఆ భయం వద్దు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం. ముఖ్యంగా మహిళా సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడబోం. మెప్మా ద్వారా ఇలాంటి ఎన్నో పథకాలను నేరుగా మీ దరికి చేరుస్తాం. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో మరియు ఇతర శాఖల అధికారులు, భారీ సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

## భూపాలపల్లి లోని ప్రజావాణికి 27 దరఖాస్తులు

**- ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి .అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.**



భూపాలపల్లి జిల్లా 19 జనవరి (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 27 దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు నందమూరి తారక రామారావు



హన్మకొండ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ): తెలుగుదేశం పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పాల్గొని విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించాయన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం ఈగ మల్లేశం అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా టిఆర్ఎస్ అధినేత తొలి మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల కేసిఆర్ గారికి ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆల్ ఇండియా జాతీయ గౌరవాధ్యక్షులు ఈగ మల్లేశం గారు ఎన్టీఆర్ యొక్క జయంతి వర్ధంతిని అధికారికంగా జరపమని విన్నవించుకున్నారు. పలుసార్లు కలిసి మెమొరండం ఇవ్వడం కూడా జరిగింది అయినా వారు పట్టించుకోలేదు.ఎన్టీఆర్ అనేవాడు అందరివాడు. ఒక ప్రాంతానికో ఒక రాష్ట్రానికో సంబంధించిన వ్యక్తి కాదు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉంటే అక్కడ అందరి హృదయాలలో నిండుగా ఉన్నటువంటి వ్యక్తి ఎన్టీఆర్. ప్రజా పాలనతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు చారిత్రాతకమైనటువంటి నిర్ణయాన్ని వరంగల్ జిల్లాలో క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించడం దీన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా ఇది ఉంటుందని వారికి విన్నవించుకుంటున్నాము. అదే విధంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో ఎన్టీఆర్ జయంతి వర్ధంతిని అధికారికంగా చేపట్టే విధంగా క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాము, ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు అశోక్ కుమార్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ వెలగందల రవీందర్ గుప్తా, పోతరాజు అనిల్ కుమార్, కందుకూరి నరేష్, కొంగర ప్రభాకర్, అనిశెట్టి సతీష్, కమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ప్రసాదు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అహంకారి,అజ్ఞాని,అబద్ధాల కోరు

- **బి.ఆర్.ఎస్ పార్టీని పతనం చేయడం నీతరం కాదు.**
- **బి.ఆర్.ఎస్ పార్టీతో పెట్టుకున్న మహామహులు మట్టికొట్టుకుపోయారు.**
- **జిల్లాల జోలికొస్తే అగ్గిరాజేస్తాం.**
- **రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు విధ్వంసపాలన.**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



వనపర్తి జనవరి 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారంతో అజ్ఞానంతో అబద్ధాలు మాట్లాడి బి ఆర్ ఎస్ నాయకులను విమర్శిస్తున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా పాలన కాదని విధ్వంస పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకులతో కలసి పత్రికా సమావేశములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చండి అని పిలుపునివ్వడం సంఘవిద్రోహ శక్తులు చేసే పని వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి చట్టం తెలియకపోవచ్చు. ఆయన ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే నడవదు అని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీ గద్దె లు కూల్చండి అనడం విద్వేషాలు రెచ్చగొట్టడమే ,ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవని అన్నారు. జిల్లా కేంద్రం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకులతో కలసి పత్రికా సమావేశములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చండి అని పిలుపునివ్వడం సంఘవిద్రోహ శక్తులు చేసే పని వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడే మాటలు సీఎం పదవికి కళంకం తెచ్చే విధంగా మాట్లాడుతున్నారన్నారు.హామీల అమలు చేయమంటే ఓడగొట్టిన,నడుము ఇరగ్గొట్టిన అని మాట్లాడుతున్నాడు. దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేదు.. రెండు మూడు సార్లు వరుసగా ఓడిపోయిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానం ఉందని సందేహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన అని చెప్పారు. పది మంది కాంగ్రెస్ లో చేరారనేది లోకమంతా తెలిసిన విషయమేనని స్పీకర్ ను ఉద్దేశించి అన్నారు. వారిని రాజీనామా చేయించి పోటీ చేయించాలని సవాల్ విసిరారు. మీది అంత విధ్వంసమే నిర్మాణమే లేద ని అన్నారు. మేము కట్టిన వాటికి రిబ్బన్ లు కట్ చేస్తున్నారు.పదిహేను సంవత్సరాలలో కాంగ్రెస్ రెండోసారి గెలిచిన దాఖలాలు లేవు అని అన్నారు. రెండు జాతీయ పార్టీలను తట్టుకొని రెండు సార్లు గెలిచి,మూడోసారి 1.8% ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు బీహార్ లో కాంగ్రెస్ ఆరు సీట్లు మీకు సిగ్గుచేటు అని విమర్శించారు. ముప్పై ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం పెట్టిన 2700 కోట్లు మాత్రమే నని తెలిపారు రెండున్నర ఏండ్ల కాలంలో మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి నీళ్ళు ఇచ్చినాం అన్నారు.32000 కోట్ల విలువైన పనులు పాలమూరు రంగారెడ్డి పూర్తి చేశి 27000 కోట్లు బిల్లులు ఇచ్చినం అని అన్నారు. కాంగ్రెస్ ఐదువేల కోట్ల రూపాయల బిల్లులు మాత్రమే ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు మాత్రం చేయడం లేదని నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు కాంగ్రెస్ ముఖ్య మంత్రిగా ఉండి టీడీపీ నాయకులకు పిలుపు ఇస్తున్నాడు..మూర్ఖపు మాటలు.. అనాగరికమైన మాటలు మాట్లాడు తున్నాడన్నారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ.. తెలంగాణ ప్రజల పక్షాన నిలవలేదు కాబట్టే...ఇక్కడ కనుమరుగు అయిందన్నారు. చారిత్రక పరిస్థితుల వల్ల టీడీపీ కనుమరుగైంది. నిన్న క్యాబినెట్ మీటింగ్ లో రైతు భరోసా గురించి ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు. యాసంగి స్టార్ట్ అయి నెల రోజులు అయింది. శాటిలైట్ సర్వే పేరుతో రైతు భరోసాను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బోనస్ కొంతమందికి ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారన్నారు. తెలంగాణ వ్యతిరేక మీడియా రేవంత్ రెడ్డి కి సపోర్ట్ గాఉందని తెలిపారు. ప్రజలకు ఇది అర్థం అయినపుడు ఇవేవీ కాపాడలేవన్నారు. జిల్లాలు ఏర్పడి పదో సంవత్సరం నడుస్తుంది.. జిల్లాల పాలన ప్రజలకు చేరువైంది.ప్రజలు అలవాటు పడ్డారు.మన కలెక్టరేట్ లు ఉన్నట్లు రాష్ట్ర సచివాలయాలు కూడా లేవు.. జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా ఎందుకు మాట్లాడటం లేదు. సీఎం వనపర్తి పేరు పెట్టి మాట్లాడితే క్యాబినెట్ లో ఉండి మాట్లాడకపోతే ఎలా అనిపిస్టించారు. జిల్లాల జోలికి వస్తే పార్టీ లకు అతీతంగా ప్రజలు ఆందోళన చేస్తారు అని హెచ్చరించారు కూలగొట్టుడు ఎవడైనా చేస్తారు..కట్టడం నేర్చుకోవాలన్నారు. భవిష్యత్తు తెలంగాణ కోసం గొప్ప నిర్మాణాలు చేయడానికి నీకు విజన్ లేదు. అని విమర్శించారు ఎన్నికల్లో జిల్లాలు తీసేస్తా అని చెప్పినవా అని ప్రశ్నించారు. జిల్లాలు జోలికి వెళితే ప్రభుత్వం నాలుకలు కోస్తారు అని హెచ్చరించారు. మీ బుద్ధి లేని ఆలోచనలు విరమించుకోండి. ఇవేం మూర్ఖపు ఆలోచనలు మానుకోవాలన్నారు జిల్లాలు తొలగిస్తే ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయన్నారు. మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జిల్లాల రద్దుకు అధికారం ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని సూచించారు ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య,రమేష్ గౌడ్,కరుణశ్రీ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ జెడ్.పి.టి. సిలు రఘుపతిరెడ్డి,భీమన్న,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, జగదీశ్వర్ రెడ్డి,కురుమూర్తి యాదవ్,గంధం. పరం జ్యోతి,కె.మాణిక్యం, వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, నాగమ్మ, జ్యోతి, సయ్యద్. జమీల్, ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, మంద.రాము, నందిమల్లసుబ్బు, అలీమ్, తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **మహిళల ఆర్థిక ఉన్నతే, తెలంగాణ ప్రగతికి బాటలు వేస్తుంది**
- **రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**
- **ఇందిరా మహిళా శక్తి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి**







వనపర్తి జనవరి 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేసేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా 2023-24, 2024-25 కి సంబంధించి 529 సంఘాలకు గానూ రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ల కిందట కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా .. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి ఈ చీరలు చేరుతాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని సంకల్పంతో నేడు రాష్ట్రంలో అన్ని స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని నమ్మిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మహిళల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నారన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే తీసుకున్న రుణాన్ని మాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా మరణించిన సభ్యురాలు కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా ప్రభుత్వం చేస్తుందని తెలియజేశారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ రూ.500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వీటితోపాటు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి పేదవారి పిల్లలు సైతం ఉన్నత విద్య అభ్యసించాలని సకల సౌకర్యాలతో ఉన్నత వర్గాల పిల్లలు చదివే స్థాయి విద్యను అందజేయనుందని తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలకు పావలా వడ్డీ రుణాన్ని తీసుకువచ్చారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చే ఉన్నత బాధ్యతలను మహిళలకు అప్పచెప్పమన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు బస్సులను కొని ఆర్టీసీలో పెట్టడమె కాకుండా, స్వయంగా పెట్రోల్ పంపు లను సైతం ప్రారంభిస్తున్నారన్నారు. వనపర్తి లో రూ. 5 కోట్లతో మహిళా సంఘాలకు భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం మరిచిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. వనపర్తి పట్టణంలో 60 కోట్ల రూపాయలతో గల్లి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఆరోగ్య సేవలను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు బ్యాంకుల్లో పిలిచి మరి రుణాలు ఇస్తున్నారని తెలిపారు. మహిళల కోసం అత్యధిక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేద మహిళ పేరుమీద ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని లక్ష్యంతో వనపర్తి లో రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఇందిరమ్మ క్యాంటీన్లతోపాటు, ఇతర వ్యాపార రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నేడు వనపర్తి పురపాలికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచులు రోల్ మోడల్ గా నిలవాలి





సర్పంచులు ఐదేళ్లు విజయవంతంగా పనిచేసి అభివృద్ధిలో ప్రజల మన్నులు పొందాలి. ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల సర్పంచులకు 5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గౌరవాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మీ ఊరికి మీరే అభివృద్ధి ప్రదాతలని ఎలాంటి వత్తిడిలు, విభేదాలకు తావులేకుండా ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడాలని సూచించారు. సర్పంచులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజలు మెచ్చేలా సేవలందించి మన్నులు పొందాలని సూచించారు. గ్రామ సమస్యలు సర్పంచ్ లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్దే మీ ధ్యేయం కావాలని సూచించారు. పదవులు కోసం కాకుండా అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని, ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో పెత్తనం చేయొద్దని, అధికారాన్ని అభివృద్ధి సంక్షేమానికి వినియోగించాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచులు యొక్క బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామాలు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామాలే పట్టణాలను పట్టుకొమ్మలని తెలిపారు. సర్పంచులు టీం వర్క్ గా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచులే కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మీ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు . అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హనుమకొండ జిల్లా కార్యదర్శిగా సొంటిరెడ్డి అరణ్య రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : బిజెపి హనుమకొండ జిల్లా కార్యదర్శిగా హనుమకొండ పట్టణానికి చెందిన సొంటి రెడ్డి అరణ్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనను హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు గాను హన్మకొండ జిల్లా అధ్యక్షులు కోలను సంతోష్ రెడ్డికి మరియు బిజెపి పార్టీకి సొంటి రెడ్డి అరణ్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు గాను పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## ఒకే గది లో పాఠశాల శిధిలావస్థలో వంటశాల

**- విద్యాభివృద్ధి పల్లెటూరు నుండి మొదలవ్వాలి.**

**- బేతాళపాడు సర్పంచ్ గుగులోతు సునీత.**



జూలూరుపాడు జనవరి 20 (విజన్ ఆంధ్ర) : జూలూరుపాడు మండలం బేతాళ పాడు పంచాయతీ టాక్య తండా పాఠశాల విద్యార్థులు నిత్యం చదువుల పట్ల అవస్థలు పడుతున్నారు. ఒకటి నుండి 5 వ తరగతి వరకు మొత్తం పిల్లల సంఖ్య 27 ఇద్దరు ఉపాధ్యాయులు ఒకే గదిలో విద్యను బోధించాల్సిన పరిస్థితి నెలకొన్నది. అవకాశం లేక కొంత సమయం ఆరు బయట విద్యను బోధించాల్సిన పరిస్థితి వచ్చింది అని బేతాళపాడు సర్పంచ్ భర్త మహేష్ తెలిపారు . ఒకే గదిలో ఒకటి నుండి ఐదు తరగతి ల వరకు విద్యను బోధించడం కష్టతరమైన పనిగా ఉంటుంది అని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి విద్యార్థుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మండల ప్రజా ప్రతినిధులు సంబంధిత ప్రభుత్వ అధికారులు చొరవచూపి అదనపు గదులను మంజూరు చేయాలి అని గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజనం వంటగది కి తలుపులు లేవు ఫ్లోరింగ్ లేదు తక్షణమే అధికారులు శిధిలావస్థలో ఉన్న వంటశాల గది ని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి పాఠశాల విద్యా అభివృద్ధికి అధికారులు చొరవ చూపాలని కోరారు.

## బిజెపి హన్మకొండ జిల్లా కార్యదర్శిగా రవీందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : హనంకొండ జిల్లా కార్యదర్శి గా కొండము రవీందర్ రెడ్డి నీ నియమించారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీకి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి కి మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అమరేందర్ రెడ్డి కి నా హృదయపూర్వక ధన్యవాదములు పూర్తి అంకితభావంతో పనిచేస్తానని రవీందర్ రెడ్డి తెలిపారు.


# ఆలోచనలు సమాజానికి ఒక దిక్సూచి ఎస్పీ ఎం రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19(విజన్ ఆంధ్ర) : శాంతి మార్గమే శరణ్యం: యుద్ధంపై విద్యార్థి అభిమన్యు ప్రాజెక్టును ప్రశంసించిన జిల్లా ఎస్పీయుద్ధం వద్దు.. శాంతి ముద్దు ఏడవ తరగతి విద్యార్థి అభిమన్యు ఆశయం! మాచారెడ్డి మండలం మర్రి తండాకు చెందిన సబావత్ సదర్ నాయక్ కుమారుడు అభిమన్యు, ప్రస్తుతం కొంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. లోకం నలుమూలల జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఈ చిన్నారి మనస్సు, రష్యా--ఉక్రెయిన్ యుద్ధం సృష్టిస్తున్న విధ్వంసాన్ని చూసి చలించిపోయింది. ఎక్కడో జరుగుతున్న యుద్ధం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, లక్షలాది మంది నిరాశ్రయులవ్వడం ఆ బాలుడిని తీవ్రంగా ఆలోచింపజేసింది. ఇదే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో అభిమన్యు మనుషుల మనసుని సైతం కరిగించే ప్రాజెక్టును కళ్లకు కట్టినట్లుగా సిద్ధం చేశాడు. యుద్ధం వల్ల కలిగే నష్టాలను, ప్రపంచానికి శాంతి ఎంత అవసరమో వివరిస్తూ తను రూపొందించిన ఆ ప్రాజెక్టును తన తండ్రి సదర్ నాయక్ తో కలిసి జిల్లా ఎస్పీ కి వివరించాడు. చిన్న వయసులోనే ప్రపంచ శాంతి పట్ల అభిమన్యు చూపిస్తున్న తపనను చూసి జిల్లా ఎస్పీ ముగ్ధులయ్యారు. బాలుడు సిద్ధం చేసిన ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి, అతని మాటలను ఎంతో శ్రద్ధగా విన్న ఎస్పీ, "నీ ఆలోచనలు సమాజానికి ఒక దిక్సూచి వంటివి" అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం అభిమన్యు ముద్దుగా అడిగిన ఆటోగ్రాఫ్ విన్నపాన్ని మన్నిస్తూ సంతకం చేసి ఆ బాలుడిని ప్రోత్సహించారు. యుద్ధంపై ఆవేదనతో మొదలై, ఉన్నతాధికారి అభినందనల వరకు సాగిన అభిమన్యు ప్రయాణం ప్రస్తుతం అందరికీ స్ఫూర్తినిస్తోంది.

## దేశంలో మౌలిక వసతులను నిర్మించడమే లక్ష్యం

**-ఎసెట్ ప్లస్ కో-ఫౌండర్, సీఈఓ విశ్రాంత్ సురేశ్**



హైదరాబాద్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) : దేశంలో డిస్ట్రిబ్యూటర్ ఆధారితంగా, దీర్ఘకాలికంగా నిలిచే వెల్త్ మేనేజ్ మెంట్ మౌలిక వసతులను నిర్మించడమే లక్ష్యం అని ఎసెట్ ప్లస్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ విశ్రాంత్ సురేశ్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కో-ఫౌండర్, సీటీఓ అవనీష్ రాజ్ తో కలసి ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పూర్తిగా డిజిటల్-అసిస్టెడ్ వెల్త్ మేనేజ్ మెంట్ ప్లాట్ ఫామ్ లలో ఒకటైన ఎసెట్ ప్లస్ కు నెక్సస్ వెంచర్ పార్ట్ నర్స్ నేతృత్వంలో జరిగిన ఫండింగ్ రౌండ్ లో రూ.175 కోట్ల పెట్టుబడి లభించిందని చెప్పారు. ఈ సంస్థకు ఎయిట్ రోడ్స్ వెంచర్స్ నితిన్ కామత్ రైన్ మ్యాటర్ ఫండ్ భూపిందర్ సింగ్ మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నెక్సస్ వెంచర్ భాగస్వామి ఆనంద్ దత్త, ఎయిట్ రోడ్స్ వెంచర్స్ సీనియర్ భాగస్వామి శ్వేతా భాటియా, రెయిన్ మ్యాటర్ సహ-వ్యవస్థాపకుడు నితిన్ కామత్ లు మాట్లాడుతూ ఇది భారత ఆర్థిక రంగ భవిష్యత్తుకు కీలకం, టెక్నాలజీ, ప్రొడక్ట్స్, సామర్థ్య నిర్మాణం అన్నింటినీ కలిపిన వారి సమీకృత విధానం దీర్ఘకాల ప్రభావాన్ని సృష్టిస్తుందని తెలిపారు.

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు..

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం**

**- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



ఖమ్మం బ్యూరో, జనవరి -19( విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు. కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 కోట్లతో అటవీ రక్షణ గోడకు శంకుస్థాపన

**భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.**




భూపాలపల్లి జిల్లా 19 జనవరి (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7 మరియు 26వ వార్డులలో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు, మహిళా సంఘాలకు కోటి రూపాయలు బ్యాంకు లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు అలాగే పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు వచ్చేస్తున్నాయని ప్రజల రక్షణకు 3 కోట్ల రూపాయల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి మహిళలు పట్ల అపారమైన గౌరవం ఉందని తాము అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సంక్రాంతి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు ఇస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు అర్హత ఆధారంగానే ఇస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, పెంట్రోల్ బంకులు ఇస్తున్నామని తెలిపారు. నిధులు, నీళ్లు, నియమాలు కోసం ఏర్పడిన తెలంగాణలో గత 10 సంవత్సరాలు వెనుకబాటుకు గురైందని, ఉద్యోగాలు రాలేదని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేయకట్టగానే గ్రూప్ 1,2 3 వన్ ఉద్యోగాలతో శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్నివేళల్లో అండగా ఉంటుందన్నారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సమ్మక్క సారక్క దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, పేరు మార్పిడి సొంతింటికలను సాకారం చేస్తామని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. చుట్టూ అడవి ఉందని అడవి జంతువులు కాలనీలోనికి ప్రవేశించి ప్రజలను బయ భ్రాంతులకు గురి చేసేవని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మరుగు మరుగు కాలువలు నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి సహకరించాలని ఆయన సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు భూములు కేటాయిస్తే అట్టి భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి మహిళలకు ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల సంతోషమే ఈ రాష్ట్రానికి సుభిక్షమని తెలిపారు. ఆడబిడ్డలు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వెజిటేబుల్ మార్కెట్, బంజారా భవన్, అంబేద్కర్ భవన్, మున్సిపాలిటీలో సిసి రోడ్లు, మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, 664 కోట్ల రూపాయలతో భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్మాణ పనులు రెండు సంవత్సరాలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో 155 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఎం 14 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులు చేస్తున్నామని, 48 లక్షలుతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసామని, ఒక కోటి 10 లక్షలతో సింగరేణిలో సిటీస్కాన్ యంత్రం, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మూడు కోట్ల 44 లక్షలతో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 12 కోట్ల హెచ్డి ఎఫ్సి సి ఎస్ ఆర్ నిధులతో ఎం ఆర్ ఐ ఏర్పాటు చేసేసినట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గాంధీ నగర్ వద్ద 60 ఎకరాల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోటంచ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు 20 కోట్లతో పట్టణంలో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, విద్యుత్ లేని వార్డులు ఉండొద్దని స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో నీటి కొరత, కుక్కలు, కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన కూడళ్ల అభివృద్ధికి 12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీఓ కార్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. భూపాలపల్లి డిపోకు 20 నూతన బస్సులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన హయాంలో అభివృద్ధి చేయకపోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగనని ఆయన స్పష్టం చేశారు. 14 వేల కోట్ల భారం పడుతున్నా పేదవాళ్ల సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి వార్డుకు 20 చొప్పున 600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 53 కోట్ల రూపాయలతో ఏటీసీ కేంద్ర ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 కోట్లతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించి 200700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు స్పష్టం చేశారు. శిక్షణ కేంద్రం ద్వారా యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

25 కోట్లతో కమలాపూర్ నుండి నార్లపూర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, 6 కోట్లతో ఘనపురం రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలు బ్యాంక్ లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్ల లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ మహిళల సంఘాల ద్వారా కుట్టిస్తున్నామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నా రు. పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎంపీడిఓ తరుణ్ ప్రసాద్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.

## జాతరలో తప్పిపోతారనే భయం లేదిక..

**పదిష్టమైన బందోబస్తు, ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి**



ఖమ్మం బ్యూరో, జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : బితెలంగాణా కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు. దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది. జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు.బిమేడారం 2.0'లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు 'టీజీ-క్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుం దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్-ఐడియా సహకారంతో ఈ విధానంఉంటాయి అందుబాటులో ఉంటాయి పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు.. తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్-టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.బి

# ఐలోని మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో "విజన్ ఆంధ్ర" క్యాలెండర్ ఆవిష్కరణ...

**- క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్...**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం నాడు ఐలోని మల్లికార్జున స్వామి ఆలయంలో, ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అయన మాట్లాడుతూ, ముందుగా విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికల యాజమాన్యానికి మా తరఫున నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. 2026 కొత్త సంవత్సర క్యాలెండర్ చాలా రంగురంగుల పేజీలతో, నూతనత్వంతో సంక్రాంతి పండగల నయా సోయగాలతో పేజీలను తీర్చిదిద్దటం చానా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యంతో పాటుగా వరంగల్ జిల్లా బ్యూరోలైన శోభన్ బాబు ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ క్యాలెండర్ చాలా అందంగా ఉందని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో విజన్ ఆంధ్ర దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతూ రాబోవు రోజుల్లో అత్యంత శక్తివంతమైన పత్రికగా ఎదగాలని ఆలయ కార్యనిర్వహన అధికారి కందుల సుధాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి



భూపాలపల్లి జిల్లా 19 జనవరి (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ నాయకులు దీ.దీ.చారీ తన ఇంటిలో గుండెపోటు రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన తర్వాత చికిత్స చేస్తుండగా గుండెపోటుతో మృతి చెందడం జరిగినది. బేబీ చారి కి భార్య ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా సీటు ఇస్తానని ఎమ్మెల్యే వాళ్ళు మార్లు అనడం కూడా జరిగింది. దీనికి సంబంధించిన కొన్ని ఏర్పాట్లు బీపీ చారి చేసుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడం పార్టీలోను ప్రజల్లోనూ ఒక మంచి నాయకున్ని కోల్పోయారని బాధ వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిబి చారి ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయి

**- మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 19 విజన్ ఆంధ్ర : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీలో ఉంటున్నాయని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ నగర్ పట్టణంలోని డివిజన్ ల ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుర ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయి. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.డివిజన్ లలూ గెలిచే అభ్యర్థులకు టికెట్ ఇస్తాం. అందరూ సమిష్టిగా కలిసి పని చెయాలి. పార్టీ కి నష్టం చేసే విధంగా ఎవరు పని చేయవద్దు. భవిష్యత్ లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. పార్టీ కోసం పని చేసిన వారికీ గుర్తింపు ఉంటది. ముడా.. మహబూబ్ నగర్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసాము. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు ప్రజలకు కనిపిస్తుంది.. గ్రామాల్లో పర్యటనకు వెళ్తే ప్రజలు సమస్యలు ఏకరువు పెడుతున్నారు.. మల్ల బీఆర్ఎస్ అధికారంలోకి వస్తారని చెబుతున్నారు. మెడికల్ కాలేజీ తో పాటు వెయ్యి పడకల అస్పత్రి తీసుకువచ్చాము. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణంలో ఉన్న పనులు చాలా వరకు ఆగిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తి చేయలేదు. ప్రజల్లోకి వీటిని తీసుకెళ్లాలి. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే నిలిచిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు హైదరాబాద్ తో సమంతరంగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేస్తాం. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. ఆంధ్ర ప్రాంతానికి మేలు చేసేవిధంగా కాంగ్రెస్ పాలన సాగుతుంది. సమావేశంలో గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, రెహమాన్, ఆంజనేయులు, ప్రవీణ్, నరేందర్, రాము, వెదవత్, నవకాంత్,కిషోర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంకి కొల్లి ఫౌండేషన్ పుస్తకాల వితరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 19 (విజన్ ఆంధ్ర ) : :జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు శాఖ గ్రంథాలయం ఇల్లందుకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రైటింగ్ పాడ్స్ వితరణగా ఇచ్చారు విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాంపిటీటివ్ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు కూడా వారు కోరి ఉన్నారు వారి కోరిక మేరకు చైర్మన్ పసుపులేటి వీరబాబు కొల్లి ఫౌండేషన్ వారికి తెలియజేశారు వారి కోరికను కాదనకుండా సహృదయంతో స్పందించిన కల్పన చౌదరి 15వేల విలువచేసే పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలను ఈరోజు సాయంత్రం జిల్లా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల కి అందజేశారు కల్పన మాట్లాడుతూ జీవితాంతం సేవా దృక్పథంతో నా జీవితాన్ని ఎంచుకున్నానని నా సాయశక్తుల పరిధిలో ఉన్నంతవరకు పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తానని ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలకు మంచి పేరు తేవాలని కోరారు గ్రంథ పాలకురాలు మృదుల మాట్లాడుతూ అన్ని దానముల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఎన్నో విధాలుగా కొన్ని ఫౌండేషన్ వారు సహాయ సహకారాలను అందిస్తూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నందుకు వారికి గ్రంథాలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రారంభం అయినా ఎంఐఎం కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తులు

**- ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన షాద్నగర్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు గౌస్**

**- దరఖాస్తు కు 20 వ తేది చివరి రోజు**

రంగారెడ్డి బ్యూరో,జనవరి 18(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ మున్సిపాలిటీ లో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ( మజ్లిస్ ఇత్తేహదూల్ ముస్లిమిన్) పార్టీ తరపున పోటీ చేసేందుకు షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఆసక్తిగల నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఐఎంఐఎం పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గౌస్ తెలిపారు.ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ఎంఐఎం పార్టీ ఆఫీస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ 20 వ తారీఖు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డులో ఎంఐఎం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు తెలిసిన విషయమే. షాద్ నగర్ పట్టణం లోని 1 వ వార్డు నుండి నన్ను రెండు సార్లు కౌన్సెలర్ గా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఒకటవ వార్డు ప్రజలకు నేనెప్పటికి ఋణ పడి ఉంటానని అన్నారు. ఒకటవ వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయని ఇంకా కొన్ని పనులు ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి ఒకటవ వార్డు ను అభివృద్ధి లో నెంబర్ వన్ గా చేయడమే తన లక్ష్యం అని అన్నారు.ఈ దరఖాస్తులను ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫరూక్ నగర్ లో గల ఎంఐఎం పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు



సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయదలచిన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని సేవాభావంతో ముందుకు వచ్చి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు ఏమి చేశారు కో ఆప్షన్ గా నువ్వు ఎం చేశావో ఎన్ని నిధులు తెచ్చావో చెప్పు ఎంఐఎం గౌస్ సవాల్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నువ్వు కో ఆప్షన్ మెంబెర్ గా ఉన్నవుగా మరి ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో ఏమి పనులు చేయించావో చెప్పు ఎన్ని నిధులు ఒకటవ వార్డు కు తెచ్చావ్ ఒకసారి బేరీజు వేసుకొని మాట్లాడాలి. ఎదో ఈరోజు రెండు జేసీబీ లు పెట్టి చెత్త తీయించి నేనేదో చేశానో అని చెప్పడం సరికాదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిధులు ఇవ్వకుండా ఎంత ఇబ్బందులకు గురి చేశారో అందరికి తెలిసిన విషయమే.ఇంటింటికి నల్ల అని చెప్పి ఒక్క నల్ల కూడా ఒకటవ వార్డు లో ఇచ్చారా అది తెలుసుకో అప్పుడు ఎక్కడ పోయారు మీరు. ఒక్క రూపాయి కూడా ఒకటవ వార్డు కు గత ఎమ్మెల్యే గారు ఇచ్చారా చెప్పండి. అయినా మేము ఎక్కడ ఆధైర్యాపడకుండా ఒకటవ వార్డు లో పనులు చేయించాను. ఇప్పటికైనా ప్రగాల్పాలు చెప్పడం కాకుండ అభివృద్ధి కి సహకరిస్తే మంచిది.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఎల్లప్పుడూ ఋణ పడి ఉంటాం అడిగిన వెంటనే నిధులు ఇచ్చారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు**

పార్టీ లతో సంబంధం లేకుండా ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మేము అడిగిన వెంటనే ఒకటవ వార్డుకు 3 కోట్ల నిధులు ఇచ్చారు. వారి సహకారం తో ఒకటవ వార్డులో సీసీ రోడ్లు గాని, అండర్ డ్రైనేజీ పనులు గాని, కరెంటు స్తంబాలు కానివ్వండి వెంటనే పూర్తి చేశాం. వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నాను.


**ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి అజ్ఞ తో ముందుకు వెలుతాం**

ఎంఐఎం అంటే గంగా జమున తహజీబ్ అని హిందూ ముస్లిం అని తేడా లేకుండా అందరిని కలుపుకోపోయే తత్వం మజ్లిస్ పార్టీ సొంతం అని అన్నారు. కులమాతలకు అతీతంగా అభివృద్ధి గురించే మజ్లిస్ పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఒకటవ వార్డు లోని గుండు గేరి లో దేవాలయం కు మట్టిని పోసి దానిని శుభ్రపరిచామని అన్నారు.ఈ మీడియా సమావేశం లో సి. శివకుమార్, మొహమ్మద్ యూసుఫ్, సలీం, ఇంతియాజ్ బాబా, వాహేద్ హుస్సేన్, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ ఈసాక్, మొహమ్మద్ ఖాజా మైను, షేఖ్ గౌస్, ఫరూక్, మొహమ్మద్ అసిఫ్, మొహమ్మద్ ఆక్సిర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలతో పాటు వడ్డీ లేని రుణాలు అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (విజన్ ఆంధ్ర), జనవరి 19 : పట్టణాల్లోని మహిళలకు ఇందిరమ్మ చీరలతో పాటు వడ్డీ లేని రుణాల చెక్కును సమర్థవంతంగా అందజేస్తాం, వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, హైదరాబాద్ నుండి ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు పై చర్చించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి డీఆర్డీవో పిడి చిన్న ఓబులేష్, అదనపు కలెక్టర్, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., నేడు జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 254 మహిళా సంఘాలకు 70 లక్షల 80 వేల 324 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ప్రజాప్రతినిధులతో మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



అదేవిధంగా జిల్లాలోని మున్సిపాలిటీల్లో మహిళా సంఘాల సభ్యుల ద్వారా పట్టణాల్లోని వార్డుల వారీగా అర్హులైన మహిళలకు అందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# రేషన్ డీలర్లు కేవైసి 100 శాతం పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 19 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశానుసారం అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ డిఎస్ఓ శ్రీనివాస్ మరియు డిఎం సివిల్ సప్లై రవి నాయక్ మరియు డిప్యూటీ తాసిల్దార్లు ఎన్ఫోర్స్మెంట్ సమావేశం నిర్వహించారు . అందులో ముఖ్యంగా ఈ కేవైసీ గురించి చర్చించారు. జిల్లాలో ఇప్పటివరకు 67% ఈ కేవైసీ పూర్తి కావడం జరిగింది మిగతా 33% త్వరగా పూర్తి చేయాలని మొత్తం 100% కూడా త్వరగా పూర్తి చేయాలని రేషన్ షాప్ డీలర్స్ ను ఆదేశించడం జరిగింది.మరియు డీలర్స్ అందరూ వారి యొక్క ఎఫ్పి షాప్ సమయ పాలన పాటించి అలాగే ప్రతి ఒక్క ఎఫ్పి షాప్ నందు వాళ్ళ యొక్క స్టాక్ బోర్డు తప్పకుండా పెట్టగలర నీ ఎఫ్పిషాప్ ఎవరి పేరు మీద అయితే ఆతరైజేషన్ పర్సన్ ఉంటారో వాళ్లే డీలర్షిప్ నడపాలని. ఇట్టి విషయాలపై ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు ఇన్ఫోసిమేంట్ డీటీలు మరియు రేషన్ షాప్ డీలర్స్ తో రివ్యూ చేయడం జరుగుతుందని ఆదేశిచడం జరిగింది . కావున డీలర్స్ అందరూ ఈ కేవైసీ పై శ్రద్ధ వహించి పూర్తి చేయాలని ఆదేశించారు

# చదువుతోనే సమాజంలో మార్పు, విద్య వైద్యానికే మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర): జనవరి 19 నియోజకవర్గంలోని మున్సిపాలిటీలరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన పనులను, ఎండబెట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 10 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 1 కోటి ఐదు లక్షల 50 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కళాశాల భవనానికి శంకుస్థాపన, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 10, కోట్ల రూపాయలతో సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన, పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థకు 10, కోట్ల రూపాయలతో శంకుస్థాపన, 3 కోట్ల, 14 లక్షల 60 వేల రూపాయల, వ్యయంతో పట్టణ పరిధిలోని కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ అధునాతన అభివృద్ధికి పనులకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక సాంకేతికతను విద్యలో వినియోగించడం వంటి చర్యల ద్వారా విద్యా ప్రమాణాలనుమెరుగుపరుస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యా రంగం ద్వారా భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయగలమని, అదే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైనవిద్యఅందించడంతో పాటు ప్రతి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడటమే ముఖ్యఉద్దేశంగాపనిచేస్తోందని, అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన బోధనపై దృష్టి సారించడంతో పాటు, వైద్య రంగంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి



పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల బలోపేతమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్య ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడంతో పాటు, విద్యా సంస్థల అభివృద్ధి, నాణ్యమైన బోధన, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల విస్తరణ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వైద్య రంగాన్ని బలోపేతం చేసి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్రంలో 109ట్రామా కేంద్రాల నిర్మాణం చేశామని, వృద్ధ తల్లిదండ్రుల కోసం 37,ప్రణామ్ కేంద్రాలు స్థాపించామని, అన్నారు. రాష్ట్రంలో 200కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. న్యూట్రిషన్ ఆహారం, స్కిల్ ఎడ్యుకేషన్ విధానం కావాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని, చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో మంత్రి ముఖాముఖి అంతకుముందు పలువురు విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. జీవితంలో ఏమి సాధించాలనుకుంటున్నారు, ఎలాంటి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారన్న అంశాలపై విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను వివరించారు. ఐఏఎస్, డాక్టర్లు, ఇంజనీరింగ్ రంగం, ఆర్మీ, నేవీ వంటి ఉన్నత స్థానాల్లో రాణించేందుకు పోటీ పడుతున్నామని తెలిపారు.విద్యార్థుల లక్ష్యాలను సాధించుకునే విధంగా ఎలా సిద్ధం కావాలన్న అంశాలపై మంత్రి పలు సలహాలు, సూచనలు అందజేశారు. క్రమశిక్షణ, నిరంతర శ్రమ, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే విజయం సాధ్యమని పేర్కొంటూ విద్యార్థులకు అవసరమైనమార్గదర్శకత్వాన్ని అందించారు.జిల్లాలో ఇప్పటివరకు 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేశారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం 93 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించిందని, అదేవిధంగా మూడు కోట్ల 36 లక్షల రూపాయలను పదివేల మంది ప్రజలు వినియోగించుకున్న 500 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి తోడ్పాటున అందించాలని సంకల్పంతోనే రైతులకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ చేసిందని చెప్పారు. జిల్లాలో 7119 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్లు 55 లక్షల రూపాయల వడ్డీని చెల్లించిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 2500 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో పాఠశాలలను నెలకొల్పుతున్నట్లు అదే విధంగా వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,.. నాగర్ కర్నూల్ జిల్లాను విద్యా హబ్బుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ పట్టణంలో విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల విద్యకు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ఇంజినీరింగ్ కళాశాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్రంలోని అత్యాధునిక హంగులతో రానున్న పది మాసాల్లోనే పూర్తి చేసి విద్యార్థు. మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం , విద్యా , వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చూపెడ్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని మా ప్రభుత్వం ఆశిస్తుంది. భారత దేశ నిర్మాణం అంతా తరగతి గదిలో ఉంది అని అధెవిధంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని , మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. మా ప్రభుత్వం విద్య , వైద్య , వ్యవసాయ , మహిళ సంక్షేమ పథకాలకు అన్నింటికీ మా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో కొనసాగించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని 245 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్ల 80 లక్షల 324 వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మంత్రి, ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ ప్రజలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఓ.పీ.డీ....

## ( క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్)

సిగరెట్లు. చుట్టలు. బీడీలు కాల్చడం నేరుగా ఊపిరితిత్తుల మీద ప్రభావం చూపిస్తాయి పొగలోని విషతుల్యాలు సున్నితమైన గాలి గొట్టాలను గాలి గదులను కోలుకోలేనంత దెబ్బతీస్తాయి ఇది దీర్ఘకాలిక ఊపిరితిత్తి సమస్య సి ఓ పి డి కి దారితీస్తుంది సి ఓ పి డి లో క్రానిక్ బ్రాంకైటిస్ ఎం ఫె.సీ.మా అని రెండు సమస్యలు తలెత్తుతాయి పొగ మూలంగా గాలి గొట్టాల్లో వాపు ప్రక్రియ మొదలై ఉండిపోతాయి దీంతో లోపలి మార్గం కుంచించుకు పోతుంది దీన్నే క్రానిక్ బ్రాంకైటిస్ అంటారు ఇక ఏం. ఫే.సీ.మాలో గాలి గొట్టాలతో పాటు గాలి గదులు దెబ్బతింటాయి ఫలితంగా శ్వాస ద్వారా తీసుకున్న ఆక్సిజన్ రక్తం లోకి కార్బన్డయాక్సైడ్ ఊపిరితిత్తుల్లోకి మార్పిడి కావటం అస్తవ్యస్తమవుతుంది దగ్గు ఆయాసం వంటి లక్షణాలు వేధిస్తాయి ఊపిరితిత్తుల్లోని రక్తనాళాలు దెబ్బతిన్నడంతోనూ అవయవాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గొచ్చు. సీ.ఓ పీ. డీ. గల వారిలో పొగ తాగని వారితో పోలిస్తే పొగ తాగే వారికి మరణించే ముప్పు పదిరెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం దీర్ఘకాలంగా సీ. ఓ. పీ .డీ. తో బాధపడే వారికి గుండె విఫలమయ్యే ముప్పు ఎక్కువే దీనికి చికిత్స చేయటం కష్టమే పొగ అలవాటు ఆస్తమా బాధితులకు మరింత శాపంగా పరిణమిస్తుంది ఇది ఆస్తమాను ప్రేరేపించటమే కాదు లక్షణాలు నియంత్రణలోకి రావటము



Dr.M.Rama Krishna Reddy
Interventional Pulmonologist
Director MANA Hospitals

కష్టమవుతుంది ఇన్హేలర్ మందులు సమర్థవంతంగా పనిచేయవు సిగిరెట్టు చుట్టలూ నుంచి రాలే బూడిద ఇంట్లో నేల మీద పడి అది గాలికి పైకి లేచి అలర్జీ ఆస్తమా ప్రేరేపితం కావచ్చు పగ ఎక్కువగా తాగటం వల్ల ఆకలి మందగిస్తుంది దీంతో తక్కువగా తింటారు ఇది పోషణ లోపానికి దారి తీసి క్షయ ముప్పు పెరుగుతుంది నిద్రాణంగా ఉన్న క్షయ ప్రేరేపితమయ్యే అవకాశం ఉంది పొగ తాగినప్పుడు ఊపిరితిత్తుల్లోని కణాలు ఎక్కువగా జిగురు ద్రవాన్ని ఉత్పత్తి చేస్తాయి గాలి గొట్టాల సైజు సంఖ్య పెరుగుతుంది దీంతో జిగురు ద్రవం ఇంకాస్త ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది దీన్ని ఊపిరితిత్తులు అంతగా బయటకు నెట్టలేవు అందువల్ల ఊపిరితిత్తుల్లోనే ఉండిపోయి గాలి గొట్టాలకు అడ్డుపడుతుంది ఫలితంగా దగ్గు తలెత్తుతుంది అతిగా జిగురు ద్రవంతో ఇన్ఫెక్షన్ రావచ్చు పొగ మూలంగా ఊపిరితిత్తుల్లోని సూక్ష్మకేశాలు (సీలియా) ఉంటాయి ఇవి ఊపిరితిత్తులు శుభ్రం కావడానికి తోడ్పడతాయి పొగ తాగటం వల్ల వీటి కదలికలు మందగిస్తాయి ఒక్క సిగరెట్ తాగినా వీటి కదలికలు గంటలకొద్దీ నెమ్మదిస్తాయి పొగతో సూక్ష్మకేశాల సంఖ్యా తగ్గుతుంది ఫలితంగా ఊపిరితిత్తులు శుభ్రం కావటం అస్తవ్యస్తమవుతుంది సిగరెట్లు చుట్టా కాల్చే వారికే కాదు వీళ్ళు వదిలే పొగతో చుట్టుపక్కల ఉన్నవారికి హాని కలుగుతుంది ఇది రకరకాల సమస్యలకు దారితీస్తుంది

# మధుమేహం రాకుండా

జన్యుపరంగా సంక్రమించే సమస్య ఇది కాబట్టి తల్లితండ్రుల నుంచి పిల్లలకు ఈ సమస్య కచ్చితంగా రాదు అని చెప్పటానికి వీల్లేదు అయితే ఎప్పుడు ఈ సమస్య బారిన పడతాం అనేది మనం అనుసరించే జీవనశైలి మీదే ఆధారపడి ఉంటుంది కుటుంబ చరిత్రలో మధుమేహం ఉన్నప్పటికీ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తే ఈ సమస్య కాస్త ఆలస్యంగా 50 నుంచి 60 ఏళ్ల వయసులో తలిస్తే అవకాశాలు ఉంటాయి ఒకవేళ కుటుంబ చరిత్రలో మధుమేహం లేకపోతే మధుమేహానికి గురయ్యే అవకాశాలు తక్కువే కానీ ఉంటాయి కానీ కుటుంబ చరిత్రలో మధుమేహం లేనంత మాత్రాన ఆ సమస్య బారిన పడే అవకాశాలు పూర్తిగా ఉండవని చెప్పటానికి వీల్లేదు కుటుంబ చరిత్రలో షుగర్ ఉండి జీవనశైలి కూడా అస్తవ్యస్తంగా ఉండి ఆహారం మీద నియంత్ర లేకపోవడం విపరీతమైన ఒత్తిడికి లోనవ్వటం వ్యాయామం చేయకపోవడం నిద్ర వేళాలు గతి



Dr. P. Sasikanth Reddy
Senior Physician
Director MANA Hospitals

తప్పడం లాంటివి కూడా తోడైతే 35 నుంచి 46కే ఈ రుగ్మత బారిన పడతాము నిజానికి 20 నుంచి 30 ఏళ్ల క్రితం ఈ పరిస్థితి ఉండేది కాదు అప్పట్లో ఆరోగ్యకరమైన జీవన విధానం ఆహారపు అలవాట్లు వల్ల 50 ఏళ్లు పైబడిన వాళ్ళకి మధుమేహం వస్తూ ఉండేది అలాగే కోవిడ్ సమయంలో స్టెరాయిడ్స్ వాడకం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్ (కీళ్ల వాతం) కోసం జీవితాంతం స్టిరాయిడ్స్ వాడవలసి రావడం వల్ల కొందరు మధుదేహం బారిన పడుతుంటారు

**నియంత్రణ ఇలా...**

- సమయానికి ఆహారం తీసుకోవాలి
- సమతుల ఆహారం తీసుకోవాలి
- రోజు కనీసం అరగంట ఏదైనా వ్యాయామం చేయాలి
- ఒత్తిడి తగ్గించుకోవాలి
- ఈ అలవాట్ల వల్ల వంశపారంపర్యంగా సంక్రమించి వీలున్న మధుమేహాన్ని వాయిదా వేయొచ్చు

# వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్,జనవరి19,(విజన్ ఆంధ్రా ); బాసరలో ఈనెల 23వ తేదీన నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసరలో వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి అధికారులతో, బాసరలోని ఆలయ కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి ఏర్పాట్ల వివరాలను శాఖల వారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, బాసరకు వచ్చే భక్తులను సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో ముస్తాబు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం, గోదావరి పుష్కర ఘాట్ లలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రధాన ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ మేరకు సరిపడినన్ని బస్సులు నడపాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన స్త్రీ, పురుష భక్తులకు వేరువేరుగా దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

భక్తులకు ఏమాత్రం ఇబ్బందులు కలగకూడదు: ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం రోజున, సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎక్కడ కూడా ఏమాత్రం అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని అంచనా వేస్తూ తగ్గట్లుగా ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాభ్యాస కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా తగినంత మంది పురోహితులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, దేవాలయ ఏఈవో సుదర్శన్ గౌడ్, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులంతా ఒక్కటే .. ఉద్యోగులకు అండగాఉంటాం..

**- ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలి.**



కొత్తగూడెం టౌన్ జనవరి 19 (విజన్ ఆంధ్ర ) : ఉద్యోగులందరికి అండగా ఉంటామని కొత్తగూడెం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిరావు సూచించారు. నిబంధనలకు లోబడి బాధ్యతను ఎరిగి విధులు నిర్వహించవలసిందిగా కోరారు. మెడికల్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 అభ్యర్థులు సోమవారం మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులకు తాము అందుబాటులో ఉంటామని పేర్కొంటూ నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తు తాను పనిచేస్తున్న శాఖకు మంచి పేరు తేవడంతో పాటు బాధ్యతగా మెలగాల్సిందిగా సూచించారు. ప్రతీ ఒక్కరూ సర్వీస్ నిబంధనలకు లోబడి పని చేయాలని కోరుతూ నియమితులను వారందరికీ శు భాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ హెల్త్ ఫోరం కార్యదర్శి ఎం ఎబినేజర్ ఆధ్వర్యంలో నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులతో కలిసి ప్రిన్సిపల్ ను డాక్టర్ హరీరావు మారీదు ను కలిసి బొకే శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్ కోటేశ్వరరావును కూడా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సనత్ కిరణ్ సర్వన్ శివాజీ శ్రీవాణి నందిని తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ అడ్మిన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన టి. అన్నపూర్ణ, ఐపీఎస్







శేరిలింగంపల్లి. జనవరి 19: (విజన్ ఆంధ్ర) : సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి. అన్నపూర్ణ, ఐపీఎస్., ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ సీపీ ఎం. రమేష్, ఐపీఎస్.,ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2007 లో డైరెక్ట్ డీఎస్పీగా ఎంపికైన అన్నపూర్ణ, 2013లో కన్ఫర్డ్ ఐపీఎస్ అయ్యారు. ఇంతకుముందు ఆమె విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా, ఇన్‌చార్జ్ డీఐజీగా సేవలందించారు. వికారాబాద్ ఎస్పీగా, కరీంనగర్ అడిషనల్ ఎస్పీగా, పీటీసీ వరంగల్‌లో, మంగళగిరిగుంటూరు డీఎస్పీగా, చిత్తూరు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు.

# మహబూబాబాద్ జిల్లా లో జనసేన పార్టీ కొత్త కార్యాలయం ప్రారంభం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 19 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కొత్త కార్యాలయాన్ని సోమవారం చిరంజీవి ఫ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌డీ మునీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 15వ, 30వ వార్డుల నుంచి వివిధ పార్టీ నేతలు జనసేనలో చేరారు. మునిసిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ దాసరి రావిష్ 15వ వార్డు నుంచి కే. ఉదయ్ కుమార్, 30వ వార్డు నుంచి వేర్పుల ప్రత్యూషను అభ్యర్థులుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి మునీర్, దాసరి అర్షిక, మోదుగు కాటయ్య, చక్రపాణి గౌడ్, ఆదర్ల రఘు, గోపాల్, ఆసిఫ్, చింతా రమేష్, సందీప్, వివేక్, పార్టీ నేతలు, సైనికులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 19 విజన్ ఆంధ్ర : గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 19-01-2026 నుండి 23-01-2026 వరకు, 03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం సర్పంచుల బాధ్యతలు కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు పారిశుద్ధ్యం రహదారులు విద్యుత్ ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్లు వీధిదీపాలు విద్యుత్ స్తంభాలు పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని చిన్నారులు బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పీఎస్ (బీమా) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు సహజ వనరులు విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్ రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్ ముత్యాలరావుహజ్‌రత్ వలి ఏపీవో రంగ ఎస్‌బీఎం రేవతి డిటిఎం సందీప్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు,కవి మోటూరి నారాయణరావుకు కర్ణాటక, తెలుగు రైటర్స్ ఫెడరేషన్ లిటరరీ అవార్డు



శేరిలింగంపల్లి.జనవరి 19: ( విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు,, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును కర్ణాటక కు చెందిన సంక్రాంతి లిటరరీ అవార్డ్ వరించింది. కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు లోని ఇండో ఏషియన్ అకాడమీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి లిటరరీ అవార్డ్స్ 2026 కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా దక్షిణాది భాషా పండితులు,కవులు,రచయితలు హాజరైన మల్టీ లింగ్వల్ పోయిట్ మీట్ కు కవి మోటూరి నారాయణరావు హాజరయ్యారు.. ఖు=ఖీ అధ్యక్షులు మాల్యాద్రి నిర్వాహణా సారధ్యంలో బహుభాషా కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, అస్సాం, కర్ణాటక,కేరళ వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవుల సమక్షంలో. మోటూరి నారాయణరావు లిటరరీ అవార్డ్ 2026 ను అందుకున్నారు. ఈ సందర్భంగా కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును మాట్లాడుతూ.. అజంతా భాషగా అలరారే అందమైన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాతృభాష అస్థిత్వాన్ని కోల్పోతే తెలుగు ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వాపోయారు. పరభాషా వ్యామోహంలో పడి అమ్మ భాషను విడనాడటం మంచిది కాదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. తెలుగు భాషాభిమానులను ఒక వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యాభ్యున్నతికి కృషి చేస్తున్న కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ సేవలను కొనియాడారు. సంక్రాంతి లిటరరీ అవార్డ్ అందించిన కార్య నిర్వాహక బృందానికి తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# 5వ వార్డు నుండి పోటీ చేస్తా

**- ప్రజలు ఆశీర్వదిస్తే 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

**- కొత్రేపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డొల్ల శ్రవంతి శ్యామ్ రెడ్డి**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుండి పోటీ చేస్తానని కొత్రేపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డొల్ల శ్రవంతి శ్యామ్ రెడ్డి అన్నారు. సోమవారం వెంకట్ రెడ్డొల్ల శ్రవంతి శ్యామ్ రెడ్డి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. 5వ వార్డు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. 5వ వార్డు ప్రజల మద్దతు నాకే ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో మునిసిపల్ ఎన్నికల్లో నిలబడుతున్నానని అన్నారు. 5వ వార్డు జనరల్ రావడం వలన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.